## విలేఖరులు కావలెను

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:12 | శుక్రవారం ఆగస్ట్ 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 'వందేమాతరాన్ని విడగొట్టి.. దేశ విభజనకు పునాది వేసి':

### కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం

జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే విషయంలో భాజపా-కాంగ్రెస్ మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. ఈ గేయాన్ని పూర్తిగా పాడబోమంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనపై భాజపా నేతలు మండిపడుతున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ పార్టీ అవమానిస్తోందని దుయ్యబట్టారు. వారి బుజ్జగింపు రాజకీయ విధానాలకు ఇది నిదర్శనమని విమర్శించారు.
"కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ నిన్న అనూహ్యమైన, దేశ వ్యతిరేక నిర్ణయం తీసుకుంది.



2లో

## సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. తన మాతృమూర్తి జీవిత కథ పుస్తక రూపంలో రానున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. "అమ్మా.. నిన్ను నాన్ననూ కలిసి చివరిసారి చూసి 35 ఏళ్లకు పైగా దాటింది. నాన్న వెళ్లిపోయినప్పటి నుంచి ప్రతి సవాల్‌ను నువ్వు ఎంతో ధైర్యం, గౌరవంతో ఎదుర్కొన్నావు. నువ్వు ఎదుర్కొన్న కష్టాలు ఏంటో ప్రియాంకకు, నాకు మాత్రమే తెలుసు" అని రాహుల్ ఎక్స్‌లో భావోద్వేగపూరితంగా రాసుకొచ్చారు. తన తల్లి ఆత్మకథను లక్షల మంది చదవబోతున్నందుకు గర్వంగా ఉందన్నారు. వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ బహిరంగంగా చెప్పేందుకు ఇష్టపడని ఆమెకు.. ఈ కథను ప్రపంచంతో పంచుకోవడం ఎంత కష్టమో తనకు తెలుసన్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా "పాపా తన అందమైన సోనియాను చూసి గర్వంగా నవ్వుతూ ఉండొచ్చు" అని రాహుల్ పేర్కొన్నారు.



2లో

### ప్రగతి ప్రదాత కోసం

## పాదయాత్ర..

### ఆదివాసి బిడ్డలను సన్మానించిన కేసీఆర్



2లో




### పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్నా..

**అన్ని విధాలుగా అండగా బీఆర్ఎస్ పార్టీ : కేటీఆర్**



2లో

జీవో 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలి: కేటీఆర్ డిమాండ్
పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు
విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 తీసుకొచ్చిందని విమర్శ

## కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం:

## మహేశ్‌కుమార్ గౌడ్

నిజామాబాద్: పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిన్నారెడ్డి, కొండా సుస్మిత వ్యాఖ్యలపై స్పందించారు. "కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండిస్తున్నా. మంత్రి కొండా సురేఖ ఎన్నోఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. కుమార్తె వ్యాఖ్యలపై ఆమె వివరణ కోరాం. నిన్ననే షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చాక ఏం చేయాలో ఆలోచిస్తాం. పోచారం శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలపై ఆయనతో మాట్లాడాం. పోచారం ఆవేదనను అర్థం చేసుకున్నాం. ఎవరికి టికెట్ ఇవ్వాలో ఎన్నికల కమిటీ, సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుంది.



ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. 22ఏపై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పిదాలను సరిదిద్దాలని సీఎం అధికారులను ఆదేశించారు" అని మహేశ్‌గౌడ్ తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

### పరీక్ష నిర్వహణ, నియామకాల్లో తీవ్ర లోపాలు

- స్పోర్ట్స్ కోటా భర్తీలో నిబంధనల ఉల్లంఘన
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి డిమాండ్



2లో

## కాపుల సంక్షేమానికి

## రూ.11,285 కోట్లు

- రెండేళ్లలో 51.56 లక్షల మంది కాపులకు లబ్ధి
- శాసనమండలిలో మంత్రి సవిత వెల్లడి
- కాపు కార్పొరేషన్‌కు ఏటా భారీగా నిధులు
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రశ్నకు సమాధానం



2లో

## సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం..

## నన్ను బాధ్యురాలిని చేయొద్దు: కొండా సురేఖ

హైదరాబాద్: టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) ఇచ్చిన షోకాజ్ నోటీసులపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో డీఏసీ వివరణ కోరిన విషయం తెలిసిందే. దీంతో కొండా సురేఖ స్పందిస్తూ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్ మల్లు రవికి లేఖ రాశారు.



**పరకాల నుంచే పోటీ చేస్తా.. సీఎం రేవంత్ లక్ష్యంగా సుస్మితా విమర్శలు**

"నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలు. సుస్మిత వ్యాఖ్యల వ్యవహారంలో నా ప్రమేయం లేదని గుర్తించాలి. సుస్మిత వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదు. నాకు సంబంధం లేని అంశంలో నా వివరణ కోరడం సముచితం కాదు. కాంగ్రెస్ నాయకత్వం, పార్టీ నియమావళిపై నాకు గౌరవముంది. షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి"అని కొండా సురేఖ పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాలకు

## రూ.1,294 కోట్ల నిధులు



- పుష్కరాల నిర్వహణకు పురపాలక శాఖకు రూ.150 కోట్లు
- మున్సిపాలిటీల అభివృద్ధికి పథకాల ద్వారా రూ.1,144 కోట్లు
- అదనపు నిధుల మంజూరు కోసం కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ
- శాసనమండలిలో మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

2లో

## జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి



2లో

- శాసనసభ జీరో అవర్‌లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రస్తావన
- అత్యల్ప వేతనాలతో పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇల్లు సవాల్
- అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- గతంలో తెచ్చిన జీవో నెం. 67, 107లను అమలు చేయాలని విజ్ఞప్తి

# సంపాదకీయం

## నవీన కాలానికి

# నవ జాతీయగీతం!

సదా కొత్తదనాన్ని ఆవాహన చేసుకోవడమే జీవ ధర్మం. మన కాలానికి అవసరమైన ఒక కొత్త జాతీయ గీతాన్ని సృజించాలని యువభారతీయులకు గుల్జార్ పిలుపునిచ్చారు. దేశం 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరుపుకున్న మరో మూడు రోజులకు గుల్జార్ 92వ ఏట ప్రవేశించారు. 'జనగణమన' లేదా 'వందేమాతరం' స్థానాన్ని భర్తీ చేసేందుకు కాకుండా సమకాలీన విభజనవాద రాజకీయాలను త్రోసిపుచ్చి, జాతిజీవనంలోని అపార వైవిధ్యాన్ని గౌరవించే ఒక అనుబంధ జాతీయ గీతాన్ని సృష్టించాల్సిన అవసరమున్నదని గుల్జార్ విజ్ఞప్తి చేశారు. తాము భారతీయులమనే ప్రగాఢ ఐక్యతా భావాన్ని పెంపొందించే ఒక కొత్త దేశభక్తి గీతాన్ని సృజించుకోవాలని అన్నారు. వర్తమాన భారతదేశం గొప్పదనాన్ని కీర్తించడంలో దశాబ్దాల నాటి పాత పాటలపై ఆధారపడకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. సమకాలీన భారతీయ సమాజంలోని విభిన్న స్వరాలను ప్రతిబింబించేలా జాతీయ అస్తిత్వాన్ని పునర్ నిర్వచించుకోవాలని గుల్జార్ అన్నారు.తన కొత్త గీతం 'ఏక్ అకేలా హిందుస్థానీ, దో మిలే తో హిందుస్థాన్' వీడియో విడుదల సందర్భంగా గుల్జార్ ఆ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి సాంస్కృతిక వైవిధ్యం ద్వారా ఆత్మీయత, ఐక్యతా భావాన్ని శ్రోత మనసులో నెలకొల్పే 'మిలే సుర్ మేరా తుమ్హారా' లాంటి గీతమది.గుల్జార్‌కు ప్రగాఢ అభిమానినే అయినప్పటికీ ఆయన సృజించిన 'ఏక్ అకేలా హిందుస్థానీ' ఇప్పుడు మనకు అవసరమైన కొత్త దేశభక్తి గీతం అని నేను భావించడం లేదు. అలా భావించాలని కవి కూడా కోరుకోలేదు. మన కాలానికి అవసరమైన కొత్త దేశభక్తి గీతాన్ని సృష్టించమని యువ భారతీయులను ఆయన ఆహ్వానించారు.ఆనందప్రదమైన విషయమేమిటంటే రవీంద్రుని 'జనగణమన' గానీ, బంకించంద్ర 'వందేమాతరం' గానీ తమ ప్రేరణాత్మక గుణాన్ని కోల్పోలేదు, కోల్పోవు కూడా. ఆ అజరామర గీతాల విశిష్ట చారిత్రక ప్రస్థానాన్ని టి.ఎమ్.కృష్ణ తన ఇటీవలి పుస్తకం 'ఔవ ఙష్ట్రవ ావశీజూశ్రీవ శీట ×అఎఖు: ఐవఝశీఎఆఅస్త్ర ాా చీఫ్అశీఅ'ం ాఎఎశీశ్రీం'లో విపులంగా వివరించారు. నా తరం భారతీయులు 'జనగణమన' వినపడగానే గౌరవపూర్వకంగా లేచి నిలబడేవారు. ఆ ఆచారం కాలం గడుస్తున్న కొద్దీ కొత్త అర్థాలను సంతరించుకున్నది. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమింప చేయడంలో ఆ అధికారిక జాతీయ గీతం అశేష ప్రజలకు ఎనలేని స్ఫూర్తినిచ్చింది. బంకించంద్ర 'వందేమాతరం' కూడా అంతే స్ఫూర్తిదాయకమైనది. ఆకాశవాణి విన్పించే 'వందేమాతరం' కాకుండా 'ఆనంద్ మఠ్' సినిమాలోని పాటే నాకు బాగా నచ్చింది. ఈ రెండు గీతాలూ పవిత్రమైనవి, ఉత్కృష్టమైనవి, అన్ని సందర్భాలలోను ఆలాపించేందుకు యుక్తమైనవి.

దేశభక్తి గీతాల పట్ల అనురక్తి, గౌరవభావం నిండుగా వ్యక్తమైన భారతదేశంలో నేను పెరిగాను. ఇక్బాల్ 'సారే జహాన్ సే అచ్చా, హిందుస్థాన్ హమారా'ను విస్మరించగలమా? స్వాతంత్ర్యోద్యమం నుంచి మనకు వారసత్వంగా సంక్రమించిన ఉదాత్తగీతమది. భారత జాతీయవాదం సంకుచితమైనదికాదు. మన పొరుగుదేశం, శత్రు రాజ్యం పట్ల వ్యతిరేక భావాలను పురిగొల్పేదికాదు. 'జో జిసాసే మిలా సీఖా హమ్నే/ గైరోంకో భీ అప్నాయ హమ్నే' (కలిసిన ప్రతి ఒక్కరి నుండి నేర్చుకున్నాం, అపరిచితులను కూడా సొంతవారిగా స్వీకరించాం) అన్న విశ్వ దృక్పథంతో మన జాతీయవాదం భారత్‌ను విశిష్టంగా నిర్వచించింది. 1960లు, 1970ల్లోని మా బోటి పిల్లలకు 'ఆవో బచ్చో తుమ్హే దిఖాయే', 'హమ్ లాయేహై తూఫాన్ సే' మొదలైన దేశభక్తిగీతాలు ఆదర్శవంతమైన దేశాన్ని నిర్మించాలని ప్రబోధించాయి. మంచి పౌరులుగా ఎదిగేందుకు అవి స్ఫూర్తినిచ్చాయి. ఇక్బాల్ అజరామర గీతంలోని 'మజ్హబ్ నహీ సిఖాతా ఆపస్ మే బైర్ రఖ్నా' (ఒకరి పట్ల ఒకరు ద్వేషాన్ని పెంచుకోవాలని మతం బోధించదు) అన్న సత్యాన్నే సాహిర్ సుప్రసిద్ధ సినిమా గీతం 'తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా, ఇన్సాన్ కీ ఔలాద్ హై ఇన్సాన్ బనేగా' (ఒక బిడ్డకు ఏ మతం ముద్ర వేయకముందే వారు మొదట మనుషులుగా జన్మిస్తారు)లో కూడా ప్రతిధ్వనించింది. 'అప్నీ అజాదీ కో హమ్ హర్గిజ్ మిటా సక్తే నహీ' మొదలైన పాటలు స్వాతంత్ర్యం విలువను ఉద్ఘాటించాయి, 'సాథీ హాత్ బఢానా', 'చోడో కల్ కీ బాతే' మొదలైనవి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి భారతీయుడినీ ఆహ్వానించాయి. తోటి మనుషులకు సేవ చేయడమే దేశాన్ని ఆరాధించడమని నా బాల్యంలో మేము పాడిన దేశభక్తి గీతాలు ఉద్బోధించాయి. ఈ ఉదాత్త భావనే నేను విశ్వసించే జాతీయవాదం. 1962, 1965, 1971 యుద్ధాల చరిత్ర ఆధారంగా నిర్మించిన సినిమా గీతాలు 'ఆయే మేరే వతన్ కే లోగో', 'కర్ చలే హమ్ ఫిదా' మొదలైన గీతాలు కూడా ఉదాత్త దేశభక్తిని ప్రేరేపించాయి గానీ సంకుచిత జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టలేదు. మనోజ్‌కుమార్ ప్రాచుర్యంలోకి తెచ్చిన దేశభక్తి కూడా నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చింది. అది నిరాడంబర దేశభక్తి. మా చిన్నతనంలో సినిమాలు చూడడానికి మా పెద్దలు అనుమతించేవారు కాదు. ప్రస్తావిత గీతాలు అన్నిటినీ తెరపై చూడడం కంటే రేడియో ద్వారానే ఎక్కువగా వింటుండేవాళ్లం.ఇప్పటి దేశభక్తిగీతాలు నాకు అంతగా స్ఫూర్తినివ్వడం లేదు. వాటితో మమేకం కాలేకపోతున్నాను. ఆస్వాదించలేకపోతున్నాను. రాజకీయ స్పృహతో రాసిన కవిత్వం అర్థవంతమైనది. అటువంటి కవితలను తరచు చదువుతుంటాను. ప్రసిద్ధ కవి రఘువీర్ సహాయ్ వ్యంగ్య కవిత 'అధినాయక్' స్వాతంత్ర్యానంతరం కూడా సామాన్య ప్రజల దుస్థితి మారలేదని అధిక్షేపించింది. వినోద్ కుమార్ శుక్లా 'లగ్భగ్ జైహింద్' దేశభక్తి సూత్రాలకు, వాస్తవ మానవ శ్రేయస్సుకు మధ్య ఉన్న అంతరాన్ని బహిర్గతం చేసింది. సర్వేశ్వర్ దయాళ్ సక్సేనా, దుష్యంత్ కుమార్ కవితలు ప్రజల నిరాశా నిస్పృహలను ప్రభావశీలంగా వ్యక్తం చేశాయి. ఉదాత్త దేశభక్తిగీతాల కోసం నా అన్వేషణ నన్ను ఫైజ్ అహ్మద్ ఫైజ్, ఇక్బాల్ బానో కవిత్వానికి తీసుకువెళ్లాయి. జనప్రియ హిందీ గీతాలు, పాటలకు నా పఠనాసక్తులలో చోటు లేదు. అలా అని నేను వాటిని వినకపోలేదు. 'చక్ దే ఇండియా' నా హృదయాన్ని తాకింది. 'సందేశే ఆతే హై' స్ఫూర్తిదాయక గీతమే కానీ 'కర్ చలే హమ్ ఫిదా'లా భావావేశం కలిగించేది కాదు. 'యే జో దేశ్ హై తేరా' అనుభూతించడానికి అవసరమైన ప్రవాస జీవితానుభవాలు నాకు లేవు. 'మా తుఝే సలామ్' సంగీత బాణీ అత్యాధునికంగా ఉంటుంది. అయితే ఆ చరణాలలోని భాష పాత శైలిలో ఉంటుంది. దాని సందేశం కూడా గతించిన కాలపు దేశభక్తి ప్రపూరితంగా ఉంటుంది. ఈ రీతికి 'రంగ్ దే బసంతి' కొంచెం మినహాయింపు. దేశభక్తి, ప్రభుత్వ విధేయత మధ్య తేడాను ఈ గీతం స్పష్టంగా ఎత్తి చూపుతుంది. సరే, గత ఒక దశాబ్ద కాలంలో 'తేరీ మిట్టీ', 'చల్లా' మొదలైన పాటలు బాగా ప్రజాదరణ పొందాయి. తీవ్ర జాతీయవాదాన్ని ప్రబోధించే ఆ పాటలు నా చిన్ననాటి మానవీయ జాతీయవాదానికి భిన్నమైనవి, విరుద్ధమైనవి.కొత్త దేశభక్తి గీతాన్ని సృజించాలని యువ భారతీయులకు గుల్జార్ ఇచ్చిన పిలుపు సమయోచితమైనది. అయితే స్వాతంత్ర్య శతాబ్దికి వడివడిగా పురోగమిస్తోన్న భారత్‌కు అవసరమైన జాతీయ గీతాన్ని సృష్టించేందుకు సాహిత్య ప్రతిభ, సంగీత మేధస్సు మాత్రమే సరిపోవు. భారత్ భావనకు ఒక కొత్త నిర్వచనమిచ్చే దార్శనికత అవసరం. నేటి సంకుచిత జాతీయవాద దృక్కోణాలను విడనాడి ప్రతి పౌరుడిని గౌరవించే మానవత, సమ్మిళిత దృక్పథాన్ని కొత్త దేశభక్తి గీతం విస్పష్టంగా ఆవిష్కరించాలి. అటువంటి స్ఫూర్తిదాయక జాతీయ గీతమే భారతదేశాన్ని పునః సృష్టించగలుగుతుంది. దళితులు ఆదివాసులు, మహిళలు, మైనారిటీలతో సహా సమస్త అణగారిన వర్గాలవారు ఒక వినూత్న చైతన్యంతో తమ గళాలను విన్పిస్తున్న కాలమిది. జాగృతమవుతున్న నవభారత వాణిలో వారి గొంతుకలు ప్రతిధ్వనించకపోతే ఎలా? నవ భావ భారతం తేజరిల్లాలన్నా, విస్తరిల్లాలన్నా ఇప్పటివరకు విస్మరణకు గురైన సామాజికవర్గాల వాణికి సముచిత న్యాయం చేయాలి.

# కాపుల సంక్షేమానికి రూ.11,285 కోట్లు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 20:**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కాపు కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల కింద రూ.11,285.72 కోట్లతో 51,56,172 మందికి లబ్ధి చేకూర్చినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కాపుల అభివృద్ధికి ఏటా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.

బడ్జెట్ వారీగా నిధుల వ్యయం

2024–25లో రూ.4,646.99 కోట్లు కేటాయించి రూ.4,440.25 కోట్లతో 9,55,144 మందికి లబ్ధి చేకూర్చినట్లు మంత్రి వివరించారు. అలాగే 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.4,924.28 కోట్లు కేటాయించి, రూ.4,360.28 కోట్లతో 20,63,907 మందికి ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు.

ఈ ఏడాది ఖర్చు వివరాలు

2026–27 సంవత్సరానికి రూ.5,012.10 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.2,485.19 కోట్లతో 21,37,121 మంది కాపులకు మేలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కార్పొరేషన్ ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి

**తాడేపల్లి, ఆగష్టు 20 :**
డీఎస్సీ పరీక్షల నిర్వహణ, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, వీటిపై సమగ్రంగా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే అధికారికి అప్పగించడం వల్ల పారదర్శకత లోపించిందన్నారు. ప్రశ్నల తయారీ విభాగంలోని వ్యక్తికి మొదటి ర్యాంకు రావడం, మెరిట్ జాబితాలను మార్చడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.

**స్పోర్ట్స్ కోటా నియామకాలపై అభ్యంతరం**

పరీక్ష రాయని వారికి సైతం ప్రత్యేక ఉత్తర్వులతో స్పోర్ట్స్ కోటాలో 372 ఉపాధ్యాయ పోస్టులను కేటాయించడం తీవ్రమైన తప్పిదమని జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులతో సాధారణ నియామకాలను పోల్చడం తగదన్నారు. వాస్తవమైన అర్హత కలిగిన క్రీడాకారులకు కాల్ లెటర్లు వచ్చినా పోస్టులు ఇవ్వకుండా నిరాకరించారని తెలిపారు. ఉద్యోగాల పేరిట సాగిన బేరసారాలు, ఫిర్యాదులపై సరైన విచారణ జరగలేదని, బాధ్యులుగా ఉన్నవారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 పై ఆరోపణలు నిరాధారం**

డీఎస్సీ వివాదాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే 2018 నాటి ఏపీపీఎస్సీ గ్రూప్–1 నియామకాలపై తప్పుడు విచారణలు చేయిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఆ ప్రక్రియలో ఎటువంటి లీకేజీలు జరగలేదని, కోర్టుల్లో సైతం నివేదికలు సమర్పించారని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో ఉన్నతాధికారుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చడం సరికాదని హితవు పలికారు.

# 'వందేమాతరాన్ని విడగొట్టి.. దేశ విభజనకు పునాది వేసి':

మొదటిపేజీ తరువాయి

వందేమాతరం రెండు చరణాలే పాడుతామని తెలిపింది. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ నేనో విషయం గుర్తుచేయాలనుకుంటున్నా..! 1937లో ముస్లింలను బుజ్జగించడం కోసం.. వందేమాతర గేయాన్ని రెండుగా విడగొట్టి దేశ విభజనకు పునాది వేసింది. నాటి నుంచే ద్విజాతి సిద్ధాంతం బలపడి.. చివరకు దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఉద్భవించింది" అని అమిత్ షా వెల్లడించారు.

**వందేమాతరం పూర్తిగా పాడం**

"కాంగ్రెస్ చేసిన ఆ చారిత్రక తప్పిదాన్ని ఇప్పుడు మోదీ సర్కారు సరిదిద్దింది. వందేమాతర గేయాన్ని పూర్తిగా ఆలపించడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. అంతేకాదు.. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఈ గేయాన్ని పూర్తిగా పాడలన్న మా నిర్ణయం చట్టబద్ధం కూడా..! కానీ, కాంగ్రెస్ దాన్ని విస్మరించింది. ఈ విషయంలో ఆ పార్టీ వైఖరి.. వారి అతివాద బుజ్జగింపు రాజకీయ విధానాన్ని ధ్రువీకరిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారు.. వందేమాతర గేయ రచయితతో పాటు.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎంతోమంది అమరవీరులను అవమానిస్తున్నారు" అని కేంద్రమంత్రి ధ్వజమెత్తారు.

"ఒకసారి వందేమాతరాన్ని రెండుగా విడగొట్టినందుకు ఎంత తీవ్రమైన పర్యవసానాలు ఎదుర్కొన్నామో మనందరికీ తెలుసు. ఇప్పుడు మరోసారి ఆ తప్పు జరగకుండా చూద్దాం. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ దేశం ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. బుజ్జగింపు రాజకీయాలు ఇక పనిచేయవు అని మనమంతా చాటిచెప్పాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో 'వందేమాతరం' గేయంపై కాంగ్రెస్ తమ దృఢ వైఖరిని ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యోద్యమ సమయంలో 1937లో తమ పార్టీ తీర్మానానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, వందేమాతర గేయం తొలి రెండు చరణాలను మాత్రమే పాడుతామని స్పష్టం చేసింది.

## దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు



రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే దేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసంతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి–బెంగళూరు–చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు ఊతం ఇస్తుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, సంయుక్త నైపుణ్యాభివృద్ధి వ్యవస్థతో పాటు విపత్తుల సమయంలో ఆదుకునేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని సూచించారు.

తిరుపతి నుంచి అయోధ్య వరకు తీర్థయాత్ర సర్క్యూట్

దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, తీర్థయాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్‌ధామ్‌లతో అనుసంధానించడం వల్ల ఆధ్యాత్మిక పర్యాటకం విస్తరిస్తుందని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని, 2047 నాటికి దక్షిణాది రాష్ట్రాలు 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని వివరించారు.

# గోదావరి పుష్కరాలకు రూ.1,294 కోట్ల నిధులు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 20 :**
రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పుష్కరాల నిర్వహణ కోసం పురపాలక శాఖకు ఆర్థిక శాఖ రూ.150 కోట్లు కేటాయించిందని, అదనపు నిధుల కోసం ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు.

పట్టణాల అభివృద్ధికి రూ.1,144 కోట్లు

పుష్కరాలు జరిగే ప్రాంతాల్లోని మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం యూఐడీఎఫ్, యూసీఎఫ్ పథకాల ద్వారా రూ.1,144 కోట్లను కేటాయించినట్లు మంత్రి వివరించారు. ఈ నిధులను ఆయా పట్టణాల్లో వివిధ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు

పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అవసరమైన పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో పనులను వేగవంతం చేసి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు

# జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 20 :**
ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ వర్షాకాల సమావేశాల జీరో అవర్‌లో ఆమె మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేసే విలేకరులకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

**జర్నలిస్టుల సమస్యల ప్రస్తావన**

క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అత్యల్ప వేతనాలతో జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్దిష్ట పని వేళలు, స్థిరత్వం లేకపోవడం వల్ల సొంత ఇల్లు నిర్మించుకోవడం వారికి భారంగా మారిందని, ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని వివరించారు.

**జీవోలను అమలు చేయాలని విజ్ఞప్తి**

ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు కాలనీలు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో గతంలో విడుదల చేసిన జీవో నెం. 67, 107లను అమలు చేస్తూ, ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహాలు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు.

# ప్రగతి ప్రదాత కోసం పాదయాత్ర..

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, ప్రగతి ప్రదాత కేసీఆర్ మరోసారి సీఎం కావాలని కోరుకుంటూ ఆసిఫాబాద్ జిల్లా నుంచి బయలు దేరిన ఇద్దరు అభిమానులు పాదయాత్రగా గురువారం ఎర్రవెల్లికి చేరుకున్నారు. నమ్మి మోసపోయి కాంగ్రెస్ ముసుగులో నాశనగాలాన్ని కొని తెచ్చుకున్న పాపానికి విముక్తి కలగాలంటే ' కేసీఆర్ పాలన కావాలే.. కేసీఆర్ మల్లా ముఖ్యమంత్రి గా రావాలే అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షిస్తున్నారని చెప్పడానికి ఇద్దరు ఆదివాసి యువకులే ఆదర్శం.

ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి నుంచి దాదాపు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన జాడే తిరుపతి (ఆటో డ్రైవర్) దుర్గం శంకర్ (హోటల్ కార్మికుడు) అనే ఇద్దరు గిరిజన ఆదివాసీ బిడ్డలు(ాాంఅఋుంఅ్ శీబ్ష్ఠ్రం) 11 రోజులుగా రోజుకు సగటున 25 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో కేసీఆర్ ను కలిశారు.

ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని సాదరంగా ఆహ్వానించి యోగ క్షేమాలు తెలుసుకుని, వారి నిస్వార్థ సంకల్పానికి అధినేత భుజం తట్టి అభినందించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే అంకితభావంతోనే సుదీర్ఘ ప్రయాణం చేసినట్లు వారు వెల్లడించారు. 'మళ్లా మన ప్రభుత్వం వస్తున్నది. అప్పుడు తప్పకుండా నన్ను వచ్చి కలవండి' అంటూ వారి భుజం తట్టారు. అనంతరం వారికి వీడ్కోలు పలికిన కేసీఆర్ వారి కోసం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయడంతో సొంత ఊరికి బయలుదేరారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంఘీబావం ప్రకటిస్తున్నా..

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసేలా కాంగ్రెస్ సర్కార్ జీవో 97 తీసుకురాగా.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కొనసాగుతున్న విషయం తెలిసిందే. జీవో 97కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ మద్దతుగా నిలిచి ఆందోళనల్లో పాల్గొంటుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, వారితో బీఆర్ఎస్వీ కలిసి చేస్తున్నపోరాటానికి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నట్టు ట్వీట్ చేశారు.ూశీశ్రీ‌ఱఎం
విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన వీడియోను ట్యాగ్ చేస్తూ.. రేవంత్ ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం వల్ల వేలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందన్నారు. శాంతియుతంగా నిరసనను తెలుపుతున్న విద్యార్థుల మీద కొన్ని చోట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన దృశ్యాలు నన్ను కలచివేశాయి. విద్యార్థుల హక్కులను కాలరాయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవో 97ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా. ఇప్పటికే పలు నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఇక ముందు కూడా పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి అన్ని విధాలుగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్

మొదటిపేజీ తరువాయి

నా గుండె కోత, నాకు కలిగిన నష్టాలే నన్ను రాజకీయాల్లోకి లాగాయి సోనియా తన జీవిత ప్రయాణంపై రాసిన ఆత్మకథను నాఫ్ ప్రచురణ సంస్థ నవంబరు 10న హార్డ్‌కవర్, ఈ–బుక్ రూపంలో విడుదల చేయనుంది. దీని ఆడియో ఎడిషన్‌ను పెంగ్విన్ రాండమ్ హౌస్ అందుబాటులోకి తీసుకురానుంది. తొలి ముద్రణలో లక్ష కాపీలను ముద్రించనున్నట్లు ప్రచురణకర్త తెలిపారు. మరోవైపు తన జీవితంలో జరిగిన కీలక ఘట్టాలు, విషయాలను పుస్తకంలో పంచుకున్నట్లు సోనియా తెలిపారు. ఇందులో రాజీవ్ గాంధీతో ప్రేమ, పెళ్లి వంటి విషయాలను పేర్కొన్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లోకి రావడం, అందుకు దారితీసిన పరిస్థితులను పంచుకున్నట్లు ఆమె వివరించారు. తన కుటుంబం గురించే ఎక్కువగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఇంకా ఎన్నో అంశాలను ఆమె అందులో పంచుకున్నారు. 'నా జీవితాన్ని రాయడం అంత సులభంగా అనిపించలేదు. లోపలే దాచుకున్న అనుభవాలను బయటపెట్టాల్సి వచ్చింది" అని సోనియా తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్**

మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం ఆమనగల్లులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.దేశ ఆధునికీకరణకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. యువతకు



ప్రాధాన్యతనిస్తూ దేశ భవిష్యత్తు కోసం ఆయన అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, సర్పంచ్ మండ్లి రాములు, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు ధనుంజయ, కొండల్ రెడ్డి, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, గాజుల శ్రీను, గాజుల సురేష్, పూసల సత్యం, అబ్దుల్ అలీమ్, కండె సాయి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, .తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక భారతానికి పునాదులు వేసిన రాజీవ్ గాంధీ: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**•భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఆగస్టు 20 (జనసముద్రం న్యూస్):**

మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కరకగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు అంబేద్కర్‌––రాజీవ్ సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని పేర్కొన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేసిన సంస్కరణకర్తగా రాజీవ్ గాంధీ నిలిచిపోయారని తెలిపారు. ఆధునిక భారత నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, రాజీవ్ గాంధీ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎర్ర సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చౌలం కేశవరావు, నాయకులు, సర్పంచులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో వనమహోత్సవం

**•మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం**

**•కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు గడ్డం భాస్కర్**

**హనుమకొండ ఆగస్టు 20 (జనసముద్రం)**

"మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యార్థులకు విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కాకతీయ



విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు గడ్డం భాస్కర్ అన్నారు. గురువారం వరంగల్ హంటర్ రోడ్డులోని నురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో వనమహోత్సవం నిర్వహించారు. పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు గడ్డం భాస్కర్, ప్రముఖ పర్యావరణవేత్త తాళ్లపల్లి రామస్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పీఠానికి వివిధ రకాల పండ్లు, పూల మొక్కలను అందజేశారు. అనంతరం పీఠం పరిసరాల్లో విద్యార్థులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించినట్లవుతుందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అమీర్ అలీఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, డాక్టర్ బాసాని నరేష్, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా నతీష్, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కీసర ప్రధాన చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కీసర చౌరస్తాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్ అనే దృక్పదంతో రాజీవ్ గాంధీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ 1,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డీ,కాజా మోహినూద్దీన్,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ శర్మ,గుర్రం లక్ష్మా రెడ్డీ,మచ్చాని పెద్ద జంగయ్య యాదవ్,రమేష్ శర్మ,చిక్కుడు రమేష్,దయానంద్ గౌడ్,ముద్దం మల్లేష్ యాదవ్, పోచబోయిన రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్,రెడ్డబోయిన ప్రవీణ్,పిన్నింటి కృష్ణ రెడ్డీ,మొరుగు ముత్యాలు, కందాడి సత్తిరెడ్డీ,వెంకట్ చారీ,అన్వర్,కర్రె బాలమణి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై రాజకీయ చర్యలు అప్రజాస్వామికం

**•ఇ.ఎల్.వి. భాస్కర్**

**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 20**

సామాజిక బాధ్యతతో ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సభ్యులపై రాజకీయ పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అప్రజాస్వామికమని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ అన్నాడు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా



సంఘాలను కలుపుకొని ప్రజల సంక్షేమం సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం పేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న సభ్యులపై రాజకీయ కారణాలతో చర్యలు తీసుకోవడం విచారకరమని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని భాస్కర్ అన్నారు సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో సేవ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు ఫౌండేషన్ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారని ఆయన స్పష్టం చేశారు

## కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ నక్షత్రం మహోత్సవాలు

**ఇంటింటా సత్సంగం**
**శ్రీ రామ జయరామ**
**జయ జయ రామ**
**నగర సంకీర్తన**
**శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం**



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20**

ఎల్లారెడ్డిపేట మండలంలో
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ నక్షత్రం మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి శ్రీరామ హృదయ కలశం, సద్ది మద్దుల రెడ్డి సంఘం వద్ద గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వరకు శ్రీరామ జయరామ జయ జయ రామ నామంతో నగర సంకీర్తన చేశారు, శ్రీ రామ హృదయ కలశం తో భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకుంటూ ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అక్కడ బియ్యాన్ని సమర్పించుకొని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంతో, ఆరాధన చేసి ఆండాళ్ తిరు నక్షత్రం గోదా గోష్టి మహిళా భక్త బృందం 35 మంది సభ్యులతో అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు,

లోక కళ్యాణార్థం ప్రతిరోజు ఉదయం నుంచి సాయంకాలం వరకు ఇంటింటా సత్సంగం, శ్రీరామ జయరామ జయ జయ రామ నామంతో నగర సంకీర్తన విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు, గోదా గోష్టి భక్త మహిళా బృందం ప్రతినిధి ముప్పవరం ఉదయలక్ష్మి నగర సంకీర్తన నిర్వాహకులు గోష్కదాసు విష్ణు సహస్రనామ పారాయణులు గన్నపద్మారెడ్డి గోదా గోష్టి భక్త మహిళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాదులు: ఎమ్మెల్యే పాయం.

**•భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**మణుగూరు, ఆగస్టు 20 (జనసముద్రం న్యూస్):**

మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక, సాంకేతిక ప్రగతి వైపు నడిపించిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాదులు వేయడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, గ్రామీణాభివృద్ధి, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వంటి కీలక సంస్కరణలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్ భారతదేశాన్ని సాంకేతికంగా బలోపేతం చేయాలన్న రాజీవ్ గాంధీ దూరదృష్టి నేటి దేశ ప్రగతిలో ప్రతిఫలిస్తోందన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుకు సాగాలని పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్‌జీఎఫ్ సెక్రటరీకి అభినందనలు

**•క్రీడా ప్రతిభను వెలికితీస్తా: ఎం. ధనలక్ష్మి**

**ఎల్కతుర్తి, ఆగస్టు 20 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) సెక్రటరీగా గోపాల్పూర్ జడ్పీహెచ్‌ఎస్ పీడీ ఎం. ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2026––27 విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని పాఠశాలల పీడీలు, పీఈటీల సమావేశం గురువారం జడ్పీహెచ్‌ఎస్ బావుపేట్ పాఠశాలలో నిర్వహించారు. ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి జడ్పీహెచ్‌ఎస్ బావుపేట్ పాఠశాల హెచ్‌ఎం ఎల్. మనోహర్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2026––27 విద్యా సంవత్సరానికి ఎల్కతుర్తి మండల ఎస్‌జీఎఫ్ సెక్రటరీగా ఎం. ధనలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. ధనలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించి, మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సహిస్తానని తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను పీడీలు, పీఈటీల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు బి. సుధాకర్, టి. రాములు, జి. ప్రేమ్ ప్రసాద్ రావు, బి. స్వరూప, పి. స్వరూప, బి. కిరణ్ రావు, కె. తిరుపతి, జి. శ్రీకాంత్, ఆర్. ఉదయ్, సిహెచ్. పూర్ణిమ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఎం. ధనలక్ష్మికి పలువురు పీడీలు, పీఈటీలు అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలి

**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 20**

నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ మండల విద్యాశాఖ అధికారిని కోరాడు ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు చిట్టెంపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారని ప్రస్తుతం ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపాడు విద్యార్థుల సంఖ్యకు తగినంతగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యాబోధనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నాడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు



నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మేరకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిట్టెంపహాడ్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని నాంపల్లి సతీష్ విజ్ఞప్తి చేశారు విద్యార్థులు తల్లిదండ్రుల సమస్యను పరిగణనలోకి తీసుకుని అధికారులు సానుకూలంగా స్పందించాలని సతీష్ కోరాడు

# ప్రజల వద్దకే ఆమనగల్లు మున్సిపాలిటీ

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీతాచారి, చైర్మన్ నేనావత్ పత్య నాయక్. మూడో వార్డులోని తండాల్లో పర్యటించారు.

మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బందితో కలిసి సాకీబండ ఎనకాడి తండా, వేములకుంట తండా, ఎర్రబిక్య తండా, కట్ట్యా తండా, ఊరబాయ్ తండా, నుచ్చుగుట్ట తండాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తండావాసులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తండాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిశీలించిన వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీతాచారి, చైర్మన్ నేనావత్ పత్య నాయక్, వాటి పరిష్కారానికి సాధ్యమైన



మార్గాలను సూచిస్తూ సంబంధిత మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు మున్సిపాలిటీ సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెవైయం కో కన్వీనర్ రవి రాథోడ్ మరియు ఆయా తండాల గ్రామ నాయకులు, తండావాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబ సత్రం భూములను దళితులకు తిరిగి అప్పగించాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 (జనసముద్రం న్యూస్):**

మండలంలోని అనిశెట్టిపల్లి గ్రామంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన అంబ సత్రం భూములను ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితులకు తిరిగి అప్పగించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు డిమాండ్ చేశారు. దళితులు సాగు చేసుకుంటున్న భూములను కొందరు అగ్రవర్ణ వ్యక్తులు బెదిరింపులతో స్వాధీనం చేసుకుని, అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో మార్పులు చేశారని ఆయన ఆరోపించారు. ఈ భూములపై క్రయవిక్రయాలకు అవకాశం లేని విషయాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

అంబ సత్రం అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే, విచారణ చేపట్టి అర్హులైన దళితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లను ఆశ్రయించడంతో పాటు దశలవారీగా ఆందోళనలు చేపడతామని సుందర్రావు హెచ్చరించారు.



# విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**





విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే చర్యలలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. అదనంగా నిర్మిస్తున్న గదులు, భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని, వంటశాలలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థుల గైర్హాజరును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని పల్లంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవనాల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలోని డంప్ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తాళ్లపల్లి మౌనిక యూనిట్‌లో చేపట్టిన ఈ సాగుకు యూనిట్ వ్యయం 2 లక్షల 50 వేల రూపాయలు కాగా ఉద్యానవన శాఖ ద్వారా 1 లక్ష రూపాయల రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఇలాంటి ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖాన/ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు, బోధన విధానంపై వివరాలు తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని రేకులగూడలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న గదులు, వంటశాలను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్తర్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ--పిసి ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**



రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్ లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ--పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్థమెటిక్ & రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్ లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి యాకయ్య, కరీంనగర్ లోని కెవిఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి. రమేష్, బి.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ & కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్.సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్, జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి, పాలిటీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని శ్రీ సైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు హైదరాబాద్ లోని హెచ్.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి రాజు లను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. 8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**



జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై వివరణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ, తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**సద్భావన దివస్ జనసముద్రం న్యూస్ ఆగస్టు 21 సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**





భారత రత్న,మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని మెయిన్ రోడ్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు ముఖ్యంగా టెలికాం కంప్యూటర్ ఆధునిక సాంకేతికతకు ప్రాణం పోసిన రాజీవ్ గాంధీ దేశ ప్రజలకు ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి18 ఏళ్ల వయసుకు తగ్గించారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధిస్తాం అంటూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నినదించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గేల్లి రవి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దొంగరి వెంకటేశ్వర్ , ఇడుపుగంటి సుబ్బారావు మంజు నాయక్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి గల్లా వెంకటేశ్వర్లు బచ్చు

బచ్చు రామారావు మన్సూర్ అలీ గూడెపు శ్రీను నర్సింగ్ వెంకటేశ్వర్లు కంకణాల పుల్లయ్య ముస్లిం సత్యనారాయణ కోళ్ళపూడి యోహాన్ గోవిందరావు అజీజ్ భాష అమరవైన సతీష్ వీర్లపాటి భాస్కర్ రామ్మూర్తి కష్టాల దిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు వివిధ అనుబంధ సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిటెక్నిక్ కళాశాలల బంద్ విజయవంతం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, ఆగస్టు 20,**



:జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి
:శక్తి పాలసీను వెనక్కి తీసుకోవాలి
:ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుదుం ప్రవీణ్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. మధిరలోని పాలిటెక్నిక్ కళాశాల బంద్ విజయవంతం. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని ఎస్ బి టెట్ ను కాపాడుకోవాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల బంద్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం అయిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన పోరాటాలు ఈరోజు విజయవంతంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి బందును చూసైనా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈరోజు మధిర పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోపోతే

## మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు రెండవ స్థానం

**•జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర ఈగల్ టీం ప్రశంసలు**

**•మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**

**•రాజన్న సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20**



మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుండి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినందుకు రాష్ట్ర ఈ ఏ జి ఎల్ ఈ ఫోర్స్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి ఎంపిక చేసింది.

**ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ...**

జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతుందని,మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు,యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు

## మాజీప్రధానిస్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.





**జనసముద్రం న్యూస్ ఆగస్టు 20 బ్యూరో చీఫ్ఉమ్మడి ఖమ్మం జిల్లా**

భద్రాచలం పట్టణం లో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ.

అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ... భారతదేశ ఆధునిక నిర్మాణానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు, యువతకు అవకాశాల కల్పన, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

దేశానికి ఎన్నో సేవలు అందించిన ఘనత స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారిదని, ఆయన ఆశయాలు, దేశాభివృద్ధి కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, యువత అభ్యున్నతి, దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, కరిచేటి శ్రీను, బందారు నాగేశ్వరరావు, చాట్ల రవి, హనుమంతరావు, అందుర్తి క్రాంతి కుమార్, 11వ వార్డు సభ్యులు భూక్య సుశీల, 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, 13వ వార్డు సభ్యులు తాటి ఉదయ్, ఒగ్గె రమణ, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు కిలోల కణితి తొలగింపు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 20**





జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో డా.మున్ను జైపాల్ రెడ్డి, డా.మైత్రి రెడ్డిలు అరుదైన శస్త్రచికిత్స చేసి ఓ మహిళ కడుపు నుండి 6కిలోల కణితిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన ఓ మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రిలో చేరగా, వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో కణితి ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు.గురువారం ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని తొలగించామని వివరించారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 20 బ్యూరో చీఫ్‌ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) భద్రాచలం నందు ఖాళీగా ఉన్న అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. కె. జాన్ మిల్టన్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

పీజీలో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు. ఎా,ఎాజ వారికి పీజీలో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు, రాష్ట్ర.ఐ/చీజు/ూాజు/ూజు మరియు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు.

ఖాళీల వివరాలు



కామర్స్ (దీఖీా×)-01,
కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్-01,

ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారంలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం ఆఫీస్ నందు తేదీ: 22.08.2026 సాయంత్రం నాలుగు గంటల లోపు అందించిన వారి దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని ఆయన అన్నారు.

దరఖాస్తుతో పాటు పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, డిగ్రీ మార్కుల జాబితా, పీజీ మార్కులు జాబితా, Ph.D/NET/SLET/SET సర్టిఫికెట్, ఖుర్వ సర్టిఫికెట్ మరియు టీచింగ్ అనుభవం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను జత చేయాలని ఆయన తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేదీ: 24/08/2026 ఉదయం 10 గంటలకు శ్రీ రామచంద్ర ఆర్ట్స్ ఒ సైన్స్ కళాశాల (ప్రభుత్వ) కొత్తగూడెంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# సెప్టెంబర్ 15వ తేదీన దిశ సమావేశం,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం 10:30 గంటలకు దిశ త్రైమాసిక సమావేశం నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీ రూపంలో ఈ నెల 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

# భీమారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన మంచిర్యాల డి.సి.పి, ఏ. భాస్కర్,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ నో వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం రోజున మంచిర్యాల డి.సి.పి, ఏ. భాస్కర్, (ఐపీఎస్), సందర్శించారు, ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్) మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేస్తున్నట్టు, తనిఖీలలో పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ విభాగాల పనితీరు, కీలక రికార్డులు భద్రపరుస్తున్న తీరు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన పత్రాలు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, వాటి పురోగతి, దర్యాప్తుపై, సి. సి. టి. ఎన్ ఎస్ ,లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, కోర్టులతో సమన్వయంతో పని చేస్తూ, నమోదైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా నాణ్యమైన, సాక్షదారాలతో, కూడిన దర్యాప్తు ను చేపట్టాలని, అదే విధంగా బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యతని, ప్రజలకు చేరువగా ఉంటూ, వారి సమస్యలపై వెంటనే స్పందించి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, పోలీస్ సిబ్బంది పనితీ రును పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత పెంపొందించి ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని, నేరాల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ను బలోపేతం చేస్తూ ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్, జైపూర్ సీఐ కె నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బూర ముత్తిలింగంకు నివాళు లర్పించిన :ఎంపీ రవిచంద్ర

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తోడల్లుడు (సడ్డకుడు)బూర ముత్తిలింగం (బాబూరావు) గతేడాది ఆగస్ట్ 2వతేదీన పరమ పదించారు.ఈ సందర్భంగా దివంగత ముత్తిలింగం ప్రథమ వర్ధంతి (సంవత్సరీకం) చార్ బౌలిలోని ఎంఎస్ఎ ఫంక్షన్ హాలులో గురువారం జరిగింది.ఈ కార్యానికి వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్-ఇందిర,వద్దిరాజు-విజయలక్ష్మీ,వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ,వద్దిరాజు అఖిల్,గూడ రాజేష్,గూడ సతీష్,వేం రాంచంద్రారెడ్డి,బూర సురేష్,బూర రమేష్,రంగరాజు దయాకర్ తదితరులు హాజరై స్వర్గీయ ముత్తిలింగం చిత్రపటానికి పూల మాల వేసి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నాగమయ్య గుడి లైన్‌లో డ్రైనేజీ శుభ్రత పనులు ప్రారంభం



41వ డివిజన్ పరిధిలోని నాగమయ్య గుడి లైన్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి.కార్పొరేటర్ పోషాల పద్మ,పోషాల స్వామి ఆధ్వర్యంలో డ్రైనేజీ శుభ్రపరిచే పనులను ప్రారంభించారు.ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మురుగు నీరు కాలువలో సాఫీగా వెళ్లేలా జెసిబి తో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు.డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త,వ్యర్థాలను తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడుతున్నారు.ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వైద్య సేవల్లో 50% రాయితీ

- న్యూ వరంగల్ హాస్పిటల్‌లో వైద్య అవగాహన సదస్సు
- ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలి: డాక్టర్ గులాం రెహ్మాన్ షరీఫ్




ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని న్యూ వరంగల్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ గులాం రెహ్మాన్ షరీఫ్, ఎం.ఎస్. సూచించారు. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని 'న్యూ వరంగల్ హాస్పిటల్"లో నిర్వహించిన వైద్య అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ గులాం రెహ్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. కడుపునొప్పి, జ్వరం, వాంతులు, జీర్ణ సంబంధిత సమస్యలు తదితర లక్షణాలు కనిపించినప్పుడు వాటిని సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక రాయితీలు

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా న్యూ వరంగల్ హాస్పిటల్‌లో స్కానింగ్‌తో పాటు ఇతర వైద్య సేవలపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక అవకాశాన్ని అందిస్తున్నామని, అవసరమైన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్ని రకాల శస్త్రచికిత్సలకు నాణ్యమైన సేవలు

న్యూ వరంగల్ హాస్పిటల్‌లో సాధారణ శస్త్రచికిత్సలు, ల్యాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు, ప్రమాద గాయాల చికిత్సతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని ఆయన వివరించారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

చిన్నపాటి ఆరోగ్య సమస్యగా కనిపించినా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్ర అనారోగ్యానికి దారితీసే అవకాశం ఉందని పేర్కొన్న ఆయన.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధిని ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స పొందితే ఆరోగ్యపరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని తెలిపారు. వైద్య సలహాలు, సంప్రదింపుల కోసం: 85209 58610

# రైల్వే జీఎం చేత ఎంపీ రవిచంద్రకు ఘన సత్కారం

- సికింద్రాబాద్‌లో ఎంపీల సమావేశం.. పుష్పగుచ్ఛం, శాలువాతో సాదర స్వాగతం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఘనంగా సత్కరించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో గురువారం దక్షిణ మధ్య రైల్వే జోనల్ పరిధిలోని పార్లమెంట్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సాదర స్వాగతం పలికారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రైల్వే జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల, పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలు తదితర అంశాలపై పార్లమెంట్ సభ్యులతో చర్చించారు. సమావేశంలో ఎంపీలు తమ తమ ప్రాంతాలకు సంబంధించిన రైల్వే అభివృద్ధి అవసరాలు, కొత్త సౌకర్యాల ఏర్పాటు, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# ఇసుక సరఫరా ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**





ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ లో గల వేలాల ఇసుక రీచ్ ని జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించేందుకు ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 163 జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను విద్యార్థులు సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**

విద్యార్థులు సైన్స్ ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ అంశాలను సృజనాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సైన్స్ డ్రామా వంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తదితర సమకాలీన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలను అభినందనీయమని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బృందం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల నుండి 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం,

**మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 20, 2026:**




రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీస మద్దతు ధరలు నిర్ణయించడం జరిగిందని మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2026-27 సీజన్ లో రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

# పిల్లలు 'టాక్సిక్' చూడకండి: యశ్



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' . యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. "పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం" అని చెప్పారు.ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం" అని యశ్ అన్నారు.

# అనుకున్న సమయానికే ప్రభాస్ 'స్పిరిట్'



ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' . ఈ సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది.ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. "స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రీ కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# అవమానాలు భరిస్తే... మసకబారే ఆ వెలుగు!

"చిత్రపరిశ్రమలో నటిగా రాణించే క్రమంలో ఆత్మ విశ్వాసం పెరిగినప్పటికీ.. చిన్నతనంలోని కొన్ని అభద్రతా భావాలు ఇప్పటికీ నాలో అలానే ఉండిపోయాయ"ని అంటోంది హిందీ కథానాయిక కృతి సనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి బాల్యంలో తోటి విద్యార్థుల వేధింపులు, అంచనాల మధ్య ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయిన పరిస్థితుల గురించి ఆసక్తిర సంగతుల్ని పంచుకుంది. "నిజానికి చిన్నప్పుడు నేను చాలా వేధింపులకు గురయ్యాను. అవి నన్నెంతగా ప్రభావితం చేశాయంటే.. నా కోసం నేను నిలబడలేకపోయిన ప్రతిసారి ఆ పరిస్థితులు నాకు ఆ బాల్యాన్ని గుర్తు చేస్తాయి. అందుకే నేను ఎప్పుడూ నాకోసం నేను నిలబడాలని అనుకుంటాను. లేకపోతే అప్పటిలానే మళ్లీ కుంగిపోతాను. ఇతరులు మిమ్మల్ని గౌరవించకపోవడం, తక్కువగా అంచనా వేయడాన్ని అనుమతిస్తే ఎక్కడో ఒక చోట మిమ్మల్ని మీరు గౌరవించుకోవడం లేదని అర్థం. మనందరికీ ఆత్మ విశ్వాసం ఉంటుంది. కానీ, ఇతరులు గౌరవించకపోయినా.. అవమానాలను భరిస్తూ ఉంటే మనలోని ఆత్మ విశ్వాసమనే వెలుగు క్రమంగా మసకబారిపోవడం మొదలవుతుంద"ని అంది. అల్లీ పాత్రలో ఈ మధ్యే 'కాక్‌టెయిల్ 2' సినిమాలో కనిపించి ప్రేక్షకుల్ని అలరించింది కృతి.



# 'రాకా'.. కీలక పాత్రలో హాలీవుడ్ నటుడు?



అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బడ్జెట్ మూవీ 'రాకా' . హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.సినిమా టికెట్ ధరల పెంపు.. నిర్మాతలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.



# చరణ్ అన్నతో సినిమా చేయాలనుంది: వరుణ్ తేజ్

కొరియన్ కనకరాజు' తో హిట్ అందుకున్నారు టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. సినిమాల ఎంపిక, రాబోయే ప్రాజెక్ట్స్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అన్న రామ్‌చరణ్‌తో సినిమా చేయాలనుందని వెల్లడించారు." 'కొరియన్ కనకరాజు' సక్సెస్ తర్వాత ప్రశాంతంగా ఉన్నాను. గత 5 ఏళ్లుగా సరైన విజయం దక్కలేదు. ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం సంతోషంగా ఉంది. మొదటి నుంచి నేను ఒకే జానర్ సినిమాలు తీయకూడదని నిర్ణయించుకున్నా. ఒక నటుడు ఏ క్యారెక్టర్‌లోనైనా, ఏ జానర్‌లోనైనా ఇమడగలగాలి. కోవిడ్‌లో ఓటీటీ కంటెంట్ చాలా చూశాను. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాలు చేయాలని అప్పుడే అర్థమైంది. వాళ్లు థియేటర్‌లో సినిమా చూసి, నవ్వుతూ.. ఒత్తిడి, టెన్షన్‌లు మర్చిపోవాలి. అదే ముఖ్యం" అని పేర్కొన్నారు.'గని' ఫెయిల్ అయ్యాక మళ్లీ స్పోర్ట్స్ డ్రామా ఎందుకు? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 'గని'లో అన్నీ కలిపి గందరగోళం చేశాం. ఈసారి 'బరి' చాలా రూటెడ్‌గా, హైపర్-ఫోకస్డ్‌గా ఉంటుంది' అని స్పష్టం చేశారు. నిహారిక గురించి మాట్లాడుతూ.. 'మేం ఎప్పుడూ సినిమాల గురించే మాట్లాడుకుంటాం. 'బరి' ఐడియా తనే ఇచ్చింది. నచ్చడంతో ఓకే చెప్పా. యంగ్, ప్యాషనేట్ టీమ్‌తో వర్క్ చేయడం కొత్త ఉత్సాహాన్నిస్తుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఒక రొమాంటిక్ సినిమాకు కూడా ఓకే చెప్పా. ఇది నా వయసుకి సూట్ అయ్యే లవ్ స్టోరీ. ఇతర ప్రేమకథా చిత్రాలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉంటుంది." చరణ్ అన్నయ్య పెద్ద స్టార్. ఆయన సినిమాలపై పెట్టే ఎఫర్ట్ చూసి నేను కూడా అలా అవ్వాలని అనుకుంటాను. ప్రతీ యాక్టర్‌కి పోలికలు ఉంటాయి. దాన్ని పాజిటీవ్‌గా తీసుకోవాలి. చరణ్ అన్నతో ఒక సినిమా చేయాలని ఉంది. నాకు డైరెక్షన్ అంటే ఇష్టం. నేను ఇండస్ట్రీకి డైరెక్టర్ కావాలనే వచ్చాను. భవిష్యత్తులో దాని గురించి ఆలోచిస్తా" అని వరుణ్ అన్నారు.

# చించినాడ వంతెనపై భారీ వాహనాల రాకపోకలు ప్రారంభం.



**ఎలమంచిలి ఆగష్టు 20 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
చించినాడ దిండిచించినాడ వశిష్ఠ గోదావరి నదీ పాయపై ఉన్న వంతెనపై భారీ వాహనాలు నిలుపుదల చేసి సుమారు సంవత్సరం గడుస్తుంది. సంవత్సరం నుంచి ఎదురుచూస్తున్న భారీ వాహనాల ప్రయాణికులకు ఇది తీపి కబురనే చెప్పవచ్చు కలెక్టర్ ఆదేశాల మేరకు చించినాడ వంతెన పై భారీ వాహనాల రాకపోకలు నిన్నటి నుంచి తిరిగి ప్రారంభమయ్యాయి. అత్యవసర మరమ్మతుల కారణంగా కొంతకాలంగా భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. మరమ్మతు పనులు పూర్తికావడంతో అధికారులు భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడంతో వంతెనపై రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయి. దీంతో పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. భారీ వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిన పరిస్థితి తొలగడంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు.

# ఒంటిమిట్టలో ప్రపంచ దోమల దినోత్సవం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 20:**
1897 ఆగస్టు 20 న బ్రిటిష్ డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ సికింద్రాబాద్ లొ దోమల వలన మలేరియా వస్తుందని కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20 ని ప్రపంచ దోమల దినోత్సవం గాజరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా గురువారం న ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ భావన ఆధ్వర్యంలో "ప్రపంచ దోమల దినోత్సవశీ" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భావన ప్రజల చేత ప్రమాణం చేపించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగింది. తదనంతరం ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దోమల వలన వచ్చే వ్యాధుల గురించి వివరించి తరువాత ఒంటిమిట్ట పురవీధులలో విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుల బృందం ర్యాలీ



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ,వారి సిబ్బంది, ఆరోగ్య విస్తరణాధికారి రాధా కృష్ణారెడ్డి, పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ, సూపర్ వైజర్లు భాస్కర్ రెడ్డి, సుజాత ఆరోగ్య కార్యకర్తలు వెంకటసుబ్బయ్య, నాగమణి ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# లాస్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం.



**- నేడు21-08-2026**
**- తల్లిదండ్రులు నారం రెడ్డి స్రవంతి నారం రెడ్డి శివారెడ్డి .**

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 21:**
**రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ :** ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం నివాసులు వాస్తవ్యులు నారం రెడ్డి రెడ్డి శివారెడ్డి, నారం రెడ్డి స్రవంతి దంపతుల ముద్దుల కుమార్తె నారం రెడ్డి లాస్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేడు21-8-2026 ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు నారం రెడ్డి లాస్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్,ఒక ప్రకటనలో తెలిపారు

ముఖ్య అతిథులు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మరియు నారం రెడ్డి లాస్య రెడ్డి కుటుంబ సభ్యులు మరియు బంధువులు.

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ సేవ చేయడం అలవాటుగా మార్చుకొని నిత్య అన్నదానంలో భాగస్వాములై పిల్లలు పుట్టినరోజులకు మరియు పెద్దల పెళ్లి రోజులకు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా కల్పిస్తున్నారు .
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్
9703105755,9030068619,

# బీసీ లకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ : గోళ్ల సురేష్ యాదవ్.



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 20;**
బీసీ లకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కారంపూడి మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ను తగ్గించి రాజకీయంగా బీసీల గొంతు కోసింది అని విమర్శించారు. బీసీ లకు రాజకీయ రిజర్వేషన్లు తగ్గించినప్పుడు వైసీపీ బీసీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదు అని ఆయన నిలదీశారు. బీసీ లకు అండ తెలుగుదేశం పార్టీ జెండా అని బీసీ లకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీకి బీసీ లు అండగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ లు శ్రీను, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు శీను అన్నను గజమాలతో సత్కరించిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు.



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 20;**
రాష్ట్ర నలుమూలల డప్పు శీను అన్నగా ప్రసిద్ధి చెంది, సినీ రంగం వైపుకు అడుగులె వేసి, ఇపుడు 'ఇరుముడి' సినిమాతో ప్రజల ముందుకి వస్తూ, ప్రజల హృదయాలలో స్థిరత్వాన్ని పదిలపరుచుకున్న మహోన్నతమైన గాయకులు శ్రీనన్నను పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి హృదయపూర్వకంగా పుష్పమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు మద్దుకూరి రవీంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, కొయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొని, డప్పు శీను అన్నకు అభినందనలు తెలిపారు.

# కుడుములూరులో సబ్ కలెక్టర్‌తో కలిసి రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు విస్తృత పర్యటన.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 20:**
రాజంపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. గురువారం ఒంటిమిట్ట మండలం కుడుములూరు గ్రామంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన , కడప ఆర్డీవో మురళి , తహసీల్దార్ దామోదర్‌రెడ్డి తో కలిసి ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

**పర్యటనలోని ముఖ్యాంశాలు:**

**తాగునీటి ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం:** గ్రామ ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ (మినరల్ వాటర్) ప్లాంట్‌ను అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్లాంట్ నిర్వహణ, సరఫరా తీరును స్వయంగా పరిశీలించారు.

**126 మంది మత్స్యకారులకు ఇళ్ల పట్టాలు:** గ్రామంలోని 126 మంది అర్హులైన మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి, అర్హులందరికీ త్వరితగతిన పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు



సూచించారు.

**గ్రావెల్ రోడ్డు అభివృద్ధిపై చర్చ:** గ్రామంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిన గ్రావెల్ రోడ్డును పరిశీలించి, త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులతో చర్చించారు.

**భూ సమస్యలు - ఆక్రమణలపై ఆరా:** ప్రభుత్వ భూముల ఆక్రమణలు, హద్దుల సమస్యలపై గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, ఈశ్వరయ్య, సాలాబాదు బుజ్జి, రమణ, చెన్నయ్య, పెద్ద రమణ, నల్లగొండవెంకటసుబ్బారెడ్డి, పత్తిసుబ్బరాయుడు, ప్ర





తాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు స్వయంగా సబ్ కలెక్టర్, జిల్లా అధికారులను గ్రామానికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం పట్ల కుడుములూరు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సెప్టెంబర్ 12న మాచర్ల కోర్టు లో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 20;**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ వారి వార్షిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతివారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆద్వర్యం లో మండల న్యాయ సేవ కమిటీ, మాచెర్ల ది 12-09-2026న జాతీయ లోక్ అదాలత్ ను నిర్వస్తున్నది. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు అన్ని రకాల సివిల్ కేసులు, భరణం, గృహహింస కేసులు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, విద్యుత్ కేసులు, రాజీచేయదగిన క్రిమినల్ కేసులు, ముందస్తు రాజీచేసుకోదల్చిన కేసులు, ఇరుపక్షాల మధ్య సామరస్య పూర్వకం గా రాజీ చేసి పరిష్కరించబడును. కావున మాచర్ల న్యాయస్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పర్చుకొని, తమ వివాదాలను శాంతియుతయంగా రాజీ చేసుకొని పరిష్కరించుకోవలచినదిగా కోరడమైనది. కేసుల పరిష్కారం కోసం, ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటల నుండి కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ ముందస్తు సమావేశాలు (ప్రీ-సెట్టింగ్స్) నిర్వహించబడతాయి. కావున, కక్షిదారులు తమ వివాదాలను శాంతియుతయంగా రాజీ చేసుకొని పరిష్కరించుకోవలచినదిగా ఛైర్మన్-కం- ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మండల న్యాయ సేవా కమిటీ వారు కోరుతున్నారు.





# ప్రజా నాట్య మండలి వారి జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 20;**
సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపి, శాస్త్రబద్ధమైన ప్రజా కళల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమాలకు ముందు పీటిన నిలిచిన ఏకైక కళా సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట లోనే అవ్వారి భావన నారాయణ భవన్ లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నరసరావుపేట ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఏరియా అధ్యక్షులు కొయ్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాచరిక వ్యవస్థ నుండి నాటి సమాజం వరకు ప్రజా హక్కులను పరిరక్షించే విధంగా వివిధ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలతో మమేకమైన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మద్దుకూరి రవీంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా



ద్వితీయ మహాసభ ఈనెల 22, 23వ తేదీల్లో వినుకొండ నగరంలో జరుగుతున్నట్లు తెలిపారు 22వ తేదీ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులు విచిత్ర వేషాలతో కళా ప్రదర్శన అనంతరం ఏకపాత్రాభినయాలు జరుగుతాయని తెలిపారు. 23వ తేదీ వినకొండ లోనే ప్రతినిధుల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యొక్క మహాసభలో వివిధ ప్రాంతాలలో ఉన్న కళాకారులు యావన్మంది పాల్గొని జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, అఖిల భారత యువజన సమైక్య పల్నాడు జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఏరియా గౌరవ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, నర్సరావుపేట సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఏరియా నాయకులు యు.రాజు, దుగ్గి బ్రహ్మయ్య, చేవూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజా నాట్యమండలి జిల్లా మహసభల కరపత్రాలను అవిష్కరించారు.

# జిల్లా కలెక్టరేట్ నిర్మాణానికి సహకరించండి.

**- అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉంటే పరిపాలన విభాగం సులభతరమవుతుంది**
**- కలెక్టరేట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలే శంఖుస్థాపన చేయాలి**
**- అద్దె భవనాల్లో కాకుండా ఇంక సొంత భావనలే ఉండాలి**
**- అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే అంజిబాబు**





**భీమవరం ఆగష్టు 20 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంగా ఏర్పడిన నాటి నుంచి కలెక్టరేట్ అద్దె భవనంలోను, ఎస్పీ కార్యాలయం రేకుల షెడ్డులో ఉన్నాయని, వాటికీ శాశ్వత పరిస్కారం లభించేలా సహకరించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. గత 3 ఏళ్ళుగా పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం ప్రధాన కేంద్రంగా ఉందని, భీమవరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, విద్య, వైద్య, ఆక్వా రంగాలలో శరవేగంగా ముందుకు సాగుతుందని, అయినప్పటికి అద్దె భవనాల్లో జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు ఉన్నాయని, సుమారు 20 ఎకరాల్లో ఈ భవనాలను నిర్మిచాలన్నారు. గతంలో మార్కెట్ యార్డ్ లో కలెక్టరేట్ నిర్మించాలని 124 జీవో వచ్చిందని, కలెక్టరేట్ అనేది ఒక భవనం కాదని, ఒక సముదాయమని, ప్రజలకు అనువైన కార్యాలయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. 2047 విజన్ ఆలోచనతో ముందుకు వెళుతున్నారని, జిల్లా కేంద్రమైన భీమవరంలో అన్ని కార్యాలయాలు ఒకే కంపౌండ్ లో ఉండే విధంగా 20 ఎకరాల్లో ఒక కలెక్టరేట్ నిర్మించాలని, ఈ కలెక్టరేట్ ను ఏర్పాటు చేస్తే అన్ని సౌకర్యాలు సమకూరుతాయన్నారు. ఈ కలెక్టరేట్ నిర్మాణానికి సహకరించాలని, ఈ కలెక్టరేట్ శంకుస్థాపనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జరగాలని కోరుతున్నామని అన్నారు. భీమా ఉడా ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,ఆగస్టు 21,2026

## వర్షాలు కురవాలని సుగాలీల ఊరూరా ఊరేగింపు.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం.
ఆగస్టు 20;



వరుణదేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని దుర్గి మండలంలోని నెహ్రూనగర్ తండా కి చెందిన సుగాలీ మహిళలు నెత్తిన బుట్టలో వరి మొలకలు పెట్టుకొని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఊరూరా తిరుగుతూ గురువారం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోకి ప్రవేశించటం జరిగింది. దీనిపై వారిని జనసముద్రంన్యూస్ మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి బి.హనుమంతరావు వివరణ కోరగా.. వరి గింజలను ఒక బుట్టలో పోసి 9రోజులపాటు నీళ్ళు పోస్తూ ఉంటే మొలకలు రావటం జరిగిందని, అలాగే ఆ వరుణదేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిసేలా చేయాలని మొలకల పండుగ పేరుతో ఆ మొలకెత్తిన వరి మొలకలను ఇలా పాటలు, డాన్స్ లతో ఊరూరా తిప్పుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో వర్షాలు కురవాలని చిరు ప్రయత్నంగా కోరుకుంటున్నామని చెప్పటం జరిగింది.

## పట్లవీడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పొలాల రీసర్వే ప్రోగ్రాం.



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగస్టు 20;
వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ పరిధిలో పొలాల రీసర్వే ప్రోగ్రాం జరుగుతుంది. ఈ సర్వే కార్యక్రమం లో భాగంగా పట్లవీడు సచివాలయం ఉద్యోగి చంద్రశేఖర్ గారు రైతుల పొలాలను పరిశీలించి, రీసర్వే చేయటం జరుగుతుంది. రైతులు కూడా సహకరిస్తూ తమ పొలాలను రీసర్వే చేయించుకుంటున్నారని చంద్రశేఖర్ తెలియజేశారు.

## ప్రమాదంలో గాయపడ్డ కె.పీ. గోపాల్‌ను పరామర్శించిన జి.కే. కృష్ణమూర్తి.

కుందుర్పి, ఆగస్టు 20 (జనసముద్రం న్యూస్):
రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాజీ కురుబ సంఘం అధ్యక్షులు కె.పీ. గోపాల్‌ను పారిశ్రామికవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జి.కే. కృష్ణమూర్తి బుధవారం పరామర్శించారు. గోపాల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.కే. కృష్ణమూర్తి మాట్లాడుతూ, కె.పీ. గోపాల్ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని ఆయనకు భరోసా ఇచ్చారు. గోపాల్ త్వరగా కోలుకోవాలని పలువురు నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను పరామర్శించియోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. జి.కే. కృష్ణమూర్తితో పాటు వైసీపీ సీనియర్ నాయకులు,



మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్.కే. సుదర్శన్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ జిన్న ఓబులేష్, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, బ్రహ్మసముద్రం మండలం వైసీపీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కె.పీ. గోపాల్‌ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజా జీవితంలో తిరిగి చురుకుగా పాల్గొనాలని పలువురు ఆకాంక్షించారు.

## ఇంటింటా పలకరింపు.. ప్రజల మనసుల్లో నమ్మకం-రామరాజు



నరసాపురం ఆగస్టు 20 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్
వార్డుల్లో "రెండేళ్ల నమ్మకం ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరాజు ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి అభిప్రాయాలను స్వీకరించారు. గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి కొప్పినేడి శ్రీనివాసు, ముసుకూడి రవి,మల్లి పెద్ది శేఖర్ బ్రనాల్డ్ కార్యకర్తలు, వార్డు నాయకులు, మహిళలు, యువత

## కొత్త బంగారంపేటలో ఎం.వి.వి. ప్రసాద్ ఇంటింటా కార్యక్రమంనిర్వహించడం జరిగింది
## ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఇంటింటా పర్యటన

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 20
అల్లూరి జిల్లా కొయ్యురు మండలం లో కూటమి ప్రభుత్వం ద్వారా
బంగారంపేట పంచాయతీ పరిధిలోని కొత్త బంగారంపేట గ్రామంలో గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.
గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో ఎం.వి.వి. ప్రసాద్ చర్చించారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా ఆరా తీశారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి





చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాకూరి చందర్రావు, మాజీ ఎంపీపీ లోతా దేవుడమ్మ, పార్టీ కార్యకర్తలు పాంగిరాజు బాబు, జగిలే బాలరాజు, కయ్యం రాజబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎం.వి.వి. ప్రసాద్‌కు సాదరంగా స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు.

## కొయ్యూరు చింతలమ్మ ఘాటీలో ఘోర ప్రమాదం
## కొండను ఢీకొన్న ఎరువుల లారీ.. డ్రైవర్ మృతి, క్లీనర్‌కు తీవ్ర గాయాలు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 20
అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోని చింతలమ్మ ఘాటీలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎరువుల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి కొండను ఢీకొట్టడంతో డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం ధాటికి లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ సుమారు రెండు గంటల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ప్రాణాలు విడిచాడు. క్లీనర్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న



వెంటనే సీఐ శ్రీనివాస్,ఎంపీపీ రమేష్ , ,తహసీల్దార్ ప్రసాద్ తో పాటు పోలీసులు, స్థానిక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నాలు, విఫలం, అయినా పరిస్థితి ఎంత ప్రయత్నం చేసిన ఫలించకపోవడంతో విషాదం నెలకొంది.
ఘటనను చూసిన స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "విధి వెక్కిరించింది.. కళ్లముందే ప్రాణం పోయింది" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇంకా విషయాలు పూర్తిగా తెలియ వలిసిఉంది

## జనసముద్రం న్యూస్ కథనానికి స్పందన.
## వసంత నగర్‌లో రోడ్డుమీద మురుగునీరు తొలగించిన అధికారులు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు20
ద్వారకాతిరుమల ప్రతినిధి.
'వసంత నగర్‌లో ప్రజల గోడు- అనే శీర్షికతో ఆగస్టు 19న జనసముద్రం న్యూస్ లో ప్రచురించిన కథనానికి అధికారులు
వెంటనేస్పందించారు.ద్వారకాతిరుల గ్రామంలోని వసంత నగర్ కాలనీలో రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీటిని సంబంధిత అధికారులు శుభ్రం చేశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోజులుగా మురుగునీరు నిలిచిపోయి దుర్వాసనతో పాటు దోమలు, కుక్కల బెడద ఎక్కువగా ఉండేది.కథనం ప్రచురితమైన మరుసటి రోజే అధికారులు వచ్చి రోడ్డు శుభ్రం చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం


వసంత నగర్‌లో ప్రజల గోడు.
స్పందించని అధికారులు..
రోజురోజుకూ పెరుగుతున్న సమస్యలు.
జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు19 ద్వారకాతిరుమల ప్రతినిధి.
మురుగునీరు నిలిచిపోయిన వసంత నగర్ కాలనీ రోడ్డు.
సమస్యలను వివరిస్తున్న చిలుకూరి చంద్రశేఖర రావు.

జనసముద్రం న్యూస్ లో రాసిన కథనం.



శుభ్రం చేసిన తర్వాత వసంత నగర్ కాలనీ రోడ్డు దృశ్యం.

చేశారు.అయితే శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, వీధి లైట్లు, కుక్కల నియంత్రణ, పారిశుధ్యం పై కూడా దృష్టి సారించాలని వారు కోరారు.

## చంద్రబాబు నాయకత్వంలోనే బీసీలకు నిజమైన గౌరవం: మట్టపర్తి రూపేష్ కుమార్.
## కష్టపడే ప్రతి కార్యకర్తకు టీడీపీలో సముచిత గుర్తింపు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు20
ద్వారకాతిరుమల ప్రతినిధి.
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలోని బీసీ వర్గాలకు నిజమైన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత లభించాయని బిసి నేత మరియు టీడీపీ ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ పేర్కొన్నారు .ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బలహీన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కోటాను తిరిగి 34 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు దక్కుతాయని రూపేష్ కుమార్ స్పష్టం చేశారు. సాధారణ బీసీ కుటుంబానికి చెందిన మహిళకు అత్యున్నతమైన ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బీసీలకు సముచిత స్థానం



బీసీలకు టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యతపై మాట్లాడుతున్న ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్.

కల్పించడంలో ఎప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డులో ముగ్గురు బీసీ మహిళలకు బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించడమే ఇందుకు తాజా నిదర్శనమని అన్నారు. "ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలను ఎప్పుడూ కుటుంబ సభ్యుల వలె ఆప్యాయంగా చూస్తారు. ఆయన అండదండలు, సహకారంతోనే



టిడిపి అధినేత చంద్రబాబుతో మట్టపర్తి రూపేష్ కుమార్.

నాలాంటి సాధారణ బీసీ కార్యకర్త నేడు ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించగలుగుతున్నాను అని రూపేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసే పార్టీ అని, భవిష్యత్తులోనూ చంద్రబాబు ఆదర్శాలు, మార్గదర్శకాలను అనుసరించి పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభావంతో కష్టపడి పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ రోజురోజుకు దిగజారి వ్యవహరిస్తుందని మండిపడ్డ,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు, ఆగస్టు 20 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
నాలుగో రోజు ఏపీ శాసనమండలి ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.
శాసనమండలిలో ప్రజా సమస్యలపై చర్చించకుండా అధికార పక్షం..ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. నాలుగు రోజులుగా మెగా డీఎస్సీ అక్రమాలపై చర్చించాలని.. వైఎస్ఆర్సిపి పట్టుపడుతున్నప్పటికీ..కూటమి ప్రభుత్వం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుండడం బాధ్యతరాహిత్యమన్నారు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని వైఎస్ఆర్సిపి ఆధారాలతో సహా బయటపెడితే.. ప్రభుత్వం దాన్ని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ఎక్కడా లేనివిధంగా,సర్వీస్ లో ఉన్న టీచర్లను తీసుకువచ్చి వారి చేత ధర్నాలు చేయించి.. ప్రతిపక్ష పార్టీని తిట్టించడం ఎక్కడైనా జరిగిందా అని ప్రశ్నించారు. కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు.. టెట్ కు మినహాయింపు ఇవ్వండి అని కేంద్ర మంత్రిని కోరితే.. వారేదో డీఎస్సీ అక్రమాలపై ఫిర్యాదు చేశారని భావించి.. ప్రభుత్వం వారందరినీ సస్పెండ్ చేయడం దుర్మార్గం అన్నారు. దీనిపై వైఎస్ఆర్సిపి పదేపదే.. ప్రశ్నిస్తుందన్న కారణంతో వైఎస్ఆర్సిపి పై అక్రమ కేసులు బనయించడం సరికాదన్నారు. దీనిపై వైఎస్ఆర్సిపి అడుగుతున్నది



సిబిఐ విచారణే కదా.. ప్రభుత్వం ఎందుకు విచారణకు ఆదేశించే లేకపోతుందో సమాధానం చెప్పాలన్నారు. ఈ విచారణ సజావుగా జరగాలంటే షాడో ముఖ్యమంత్రిగా ఉన్న మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.. అప్పుడే విచారణ పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే మేము.. ఏదైతే మెగా డీఎస్సీ అక్రమాల్లో భాగంగా ఫేక్ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు పొందారని ఆధారాలతో సహా నిరూపించామో ఈరోజు ఆ సర్టిఫికెట్లను కూడా ట్యాంపరింగ్ చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో డీఎస్సీ అక్రమాలపై చర్చిద్దాం రండి అని.. మాట్లాడుతూ పక్కనే ఉన్న శాసనమండలిలో చర్చించేందుకు ఎందుకు వెనకాడుతున్నారో.. ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. వీరు చేస్తున్న డ్రామాలతో కూటమి ప్రభుత్వం తప్పు చేసిందని ఈరోజు ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. 15 లక్షల రూపాయలకు ఒక్కొక్క టీచర్ ఉద్యోగాన్ని స్పోర్ట్స్ కోటాలో అమ్ముకున్నారని ఆరోపణలు వాయిస్ రికార్డుతో సహా. ఆరోపణలు వస్తే ఇప్పటికే కూటమి ప్రభుత్వం దానిపై విచారణ చేయకుండా తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి,చేతులు దులుపుకుందన్నారు. ఇలా 15 లక్షల రూపాయలు కట్టి ఉద్యోగాలు రాక అనేకమంది.. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగి..మెగా డియస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు ఆదేశించారని డిమాండ్ చేశారు.

# కోతోట గ్రామ ప్రజలకు వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు.

**మొగల్తూరు ఆగష్టు 20 జనసముద్రం ప్రతినిధి**

శ్రావణ మాసం నిర్వహించుకునే పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కోతోట గ్రామ ప్రజలకు సత్తినేని శ్రీనివాస తాతాజీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరలక్ష్మీ అమ్మవారి అనుగ్రహంతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తమ వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న కోతోట గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి కుటుంబాలపై వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. సత్తినేని వెంకట శ్రీనివాస తాతాజీ శ్రీ కోదండరామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోతోట.




# పవన్ కళ్యాణ్ ఆశయ స్ఫూర్తితోసేవలో కిషోర్ గుణుకుల జన్మదిన వేడుకలు.





- జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి
- వెయ్యి మందికి నాన్‌వెజ్ బిర్యానీ వడ్డించిన టీమ్ జీకే

**నెల్లూరు, ఆగస్టు 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల జన్మదినాన్ని పురస్కరించుకుని, నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం వద్ద టీం జీకే సభ్యుల ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికి నాన్‌వెజ్ బిర్యానీ వడ్డించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
జన్మదిన వేడుకలను కేవలం ఆర్భాటాలకు పరిమితం చేయకుండా, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాల్లోని సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.
అభిమానం అంటే కేవలం నినాదాలు కాదు,మన ఆనందాన్ని నలుగురితో పంచుకోవడం. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు.అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల తో పాటు విజయలక్ష్మి గునుకుల టీం జీకే సభ్యులు, జనసేన వీర మహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
కిషోర్ గునుకుల జన్మదినం సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాల్లో ఇది ఒక భాగమని, భవిష్యత్తులో కూడా పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తామని టీం జీకే సభ్యులు తెలిపారు.
సేవలోనే సంతోషం
ప్రజల చిరునవ్వులోనే నిజమైన వేడుక
జనసేన స్ఫూర్తితో సేవా పయనం నిరంతరం!

# ఎన్ఆర్‌జీఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షసమావేశం ఏర్పాటు

## పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు.





**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 20**

పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎన్ఆర్‌జీఎస్ (NRGS) కింద కొనసాగుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి, ఐఏఎస్, మరియు పీఓ ఐటీడీఏ శ్రీ ఆదిత్య వర్మ, ఐఏఎస్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించిన ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, ఎస్ఎంఐ (SMI), పీఐయూ (PIU) విభాగాలకు చెందిన ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎన్ఆర్‌జీఎస్ కింద చేపట్టిన పనుల వివరాలను జిల్లా కలెక్టర్, పీఓ ఐటీడీఏ అడిగి తెలుసుకున్నారు.
ప్రస్తుతం కొనసాగుతున్న పనుల స్థితిగతులు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, పూర్తయిన పనులు, ఇంకా పూర్తి చేయాల్సిన పనులు, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు.
పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు.
పనుల అమలులో ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.
సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

## నరసాపురం దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసు





**మొగల్తూరు ఆగష్టు 20 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు సహకార సంఘ సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు కు పుట్టినరోజు సందర్భంగా సొసైటీ కార్యాలయంలో గురువారం ఉదయం నరసాపురం దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసు నిప్పులేటి తారక రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిజం లో డిప్లమో కోర్సు కు దరఖాస్తుల గడువులు పొడిగింపు.

**నెల్లూరు, ఆగస్టు 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సి.ఆర్.మీడియా అకాడమీ, నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న "జర్నలిజంలో డిప్లమో కోర్సు"కు దరఖాస్తు గడువును సెప్టెంబర్ 5 వరకు పొడిగించినట్లు మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఆగస్టు 20న ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు పట్ల వివిధ వర్గాల నుండి వస్తున్న విచారణలు, డిమాండ్ దృష్ట్యా మరియు జర్నలిస్టు సంఘాలు, పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు గడువును పొడిగించామని ఆయన తెలిపారు.
ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునే జర్నలిస్టులు రూ.2 వేలు, ఇతర అభ్యర్థులు రూ.2 వేల 500 కోర్సు ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఫీజును సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది.
జర్నలిస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, జర్నలిజంలో అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులకు డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు.

# జిల్లాలో మొట్టమొదటిగా మహిళలకు కార్ డ్రైవింగ్

## డి ఆర్ డి ఏ. పిడి నాగరాజ కుమారి

**నెల్లూరు, ఆగస్టు 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉచితంగా కార్ డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నామని డిఆర్డిఏ పిడి నాగరాజకుమారి చెప్పారు. బుచ్చి మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీధర్ ఆధ్వర్యంలో మహిళలకు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ. కార్ డ్రైవర్లకు మంచి డిమాండ్ ఉండడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం



చుట్టామన్నారు. జిల్లాలో మొట్టమొదట బుచ్చిరెడ్డిపాలెం నుండి శ్రీకారం చుట్టామన్నారు. మహిళలు శిక్షణ పొందేందుకు ఎంత ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. నెలపాటు శిక్షణ జరుగుతుందని అనంతరం పరీక్ష పెట్టి సర్టిఫికెట్ అందజేసి డ్రైవింగ్ లైసెన్స్ కోసం ప్రోసెసింగ్ చేస్తామన్నారు. స్వయంగా వాహనాలు నడిపే సామర్థ్యం కలిగిన మహిళలకు వాహనాలు కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మధు సుధన్, ఫాకల్టీ ముని శేఖర్, సిసిలు రంజిత్, హరి, వెంకటేశ్వర్లు, సామ్ సన్, రాజు,వెలుగు వివోఏలు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# బీసీలకు నిజమైన న్యాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## బీసీల పక్షపాతి కూటమి ప్రభుత్వమే : పంగులూరి అంజయ్య

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 20;**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం బీసీల సంక్షేమం కోసమే శ్రమిస్తుంటారు. రానున్న మున్సిపాలిటీల్లో, స్థానిక పంచాయతీ ఎలక్షన్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇవ్వడం హర్షణీయం అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. అన్న ఎన్టీఆర్ నుంచి ఇప్పటి వరకు బీసీలకు సముచిత న్యాయం చేయటమనేది టిడిపికే సాధ్యం అని, కూటమి ప్రభుత్వం నిర్ణయం నూతన చరిత్రకే శ్రీకారం అని మాచర్ల నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు.



పంగులూరి అంజయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి.

# మాచర్లలో ప్రభుత్వ భూముల రక్షణ:

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు .

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 20**

మాచర్లలో ప్రభుత్వ భూముల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి అనే వార్తలపై వేగంగా స్పందిస్తూ తహశీల్దారు బి కిరణ్ కుమార్ , మాచర్ల మునిసిపల్ కమిషనర్ మరియు మండల సర్వేయర్ కలసి మాచర్ల పట్టణంలోని బ్రహ్మనాయుడు చెరువు కు వెళ్లు దారిలో ఉన్న స.నం 1155/2, 1156/2, 1157/2, 1158/2 భూములపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వీటికొంజిగాపై వచ్చే అనుమానాస్పద నిర్మాణాలు, అక్రమ చాటీలు, మరియు భూభాగాలను నిరోధించేందుకు ముందస్తు చర్యగా ఈ హెచ్చరిక బోర్డులు పెట్టబడినట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మార్వో బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచిందని, భూమి పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.





మునిసిపల్ కమిషనర్ మరియు మండల సర్వేయర్ కూడా పక్కపక్కనే ఉన్నారు; భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆక్రమణలను అడ్డుకునేందుకు నిరంతర సర్వేలింగ్ మరియు స్థానిక ప్రజలతో సమన్వయం కొనసాగిస్తామని తెలిపారు.
ప్రాంతీయులు తెలిపిన మేరకు, హెచ్చరిక బోర్డుల సమాచారం స్పష్టంగా ఉండి, ప్రజలను అప్రమత్తం చేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారన్న మాటతో అధికారులు స్థానికులకు శాంతిగా, చట్టపరంగా వ్యవహరించమని కోరారు.
తదుపరి చర్యగా సంబంధిత డిజిటల్ రికార్డులు, పాత సర్వే వైవరణాలు మరియు గ్రామ స్థాయి రికార్డుల బేస్ పై పూర్తి విచారణ జరపడానికి కమిటీ ఏర్పాటు చేయబడింది. విచారణ జరిపి, చట్టపరమైన నోటీసులు పంపి, అవసరమైతే నిర్ధిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

# బిసి లకు స్థానిక సంస్థలలో 34శాతం రిజర్వేషన్ లు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం..

- టిడిపి తోనే అన్ని రంగాలలో బిసిల అభివృద్ధి కి బాటలు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , సీనియర్ బీసీ నేత బిల్లు చెంచురామయ్య ..

**నెల్లూరు, ఆగస్టు 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం పట్ల సీఎం ఎన్. చంద్రబాబు నాయుడికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , సీనియర్ బీసీ నేత బిల్లు చెంచురామయ్య కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34%, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33% రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు.పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు,నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు 34% ప్రాధాన్యం,చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బిసిల అభ్యున్నతికి శాశ్వతమైన బాటలు వేశాయన్నారు. ఇప్పుడు ఒకే ఒక్క నినాదం వినిపిస్తోందని అదే స్థానిక సంస్థల్లో బీసీల సంపూర్ణ రాజకీయ హక్కుల సాధన తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం" అని చాటుతోందన్నారు. ఒక రాష్ట్ర ప్రగతికి స్థానిక స్వపరిపాలన ఎంత కీలకమో, ఆ పరిపాలనలో అత్యధిక జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు సరైన ప్రాతినిధ్యం దక్కడం అంతే ముఖ్యమనే సంకల్పం తో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణ లో అమలు చేస్తున్న హామీ హర్షదాయకం అని చెంచురామయ్య అన్నారు.2019-24 మధ్య ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో 24 శాతానికి కుంచించుకు పోయిన బీసీల రిజర్వేషన్లను తిరిగి భారీగా పెంచుతూ కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర కేబినెట్ తాజా సమావేశంలో గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33శా శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ఆమోదముద్ర వేయడం బిసి వర్గాల్లో అవధులు లేని ఆనందానికి దోహద పడిందన్నారు. రాష్ట్ర



జనాభాలో సగానికి పైగా వాటా ముఖ్యమంత్రి నిర్ణయం తో బీసీలకు దక్కుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ సమాజానికి వెనుకబడిన తరగతులే వెన్నుముక అనే దూర దృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ సీఎం గా చరిత్ర లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు.. ఈ రాష్ట్ర ఆర్థిక, సామాజిక ప్రగతిని శాసించే శక్తులు అని చాటి చెప్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుంచి పట్టణాల అభివృద్ధి వరకు ప్రతిచోటా బిసి ల శ్రమ, భాగస్వామ్యం దాగి ఉన్నాయనే సత్యాన్ని తెలుగుదేశం గుర్తించిందన్నారు. రాజకీయంగా కూడా స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలలో బీసీల ప్రాతినిధ్యం అనేది రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత కీలకం కాబోతుందన్నారు. దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో లభిస్తున్న రిజర్వేషన్ల వల్లే ఎందరో సామాన్య బీసీ నాయకులు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా ఎదిగి, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. అలాంటి వారికి అయిదేళ్ల జగన్ పాలనలో ఊహించని నష్టం జరిగిందన్నారు.రాష్ట్రం లో మొట్ట మొదట బిసి లకు తెలుగుదేశం హయాంలోనే స్వర్గీయ ఎన్ టి ఆర్ అమలు చేశారన్నారు.నిజానికిమొదట్నుంచీకూడాఉమ్మడిఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదటిసారిగా 1987లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 20శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 24శాతం మేరకు ఈ కోటాను అమలు చేశారన్నారు. తర్వాత 1995-1999 మధ్య చంద్రబాబు హయాంలో మొత్తంగా 34 శాతానికి పెంచారన్నారు. 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలుపెంచిన 34 శాతం బీసీ రిజర్వేషన్లతోనే జరిగాయని చెంచు రామయ్య గుర్తు చేశారు."భారతదేశ జనాభాలో 50 శాతం ఉన్నప్పటికీ వెనుకబడిన తరగతుల వారు విద్య, వ్యాపారం,రాజకీయ రంగాలలో తగిన ప్రాతినిధ్యం లేక ఇప్పటికీ అట్టడుగున ఉండిపోయారన్నారు. స్థానిక సంస్థలలో వీరికి 25 శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టిన మొదటి నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఆ తర్వాత, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఈ కోటాను 34 శాతానికి పెంచారన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఇది ఒక మంచి అవకాశమని నమ్మించి రిజర్వేషన్‌ను 30 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడం ద్వారా మేము ఈ ప్రయోజనంలో గణనీయమైన భాగాన్ని కోల్పోయాం" అన్నారు.జగన్ చేసిన నష్టానికి కూటమి చికిత్స చేసిందన్నారు.అయితే తర్వాత సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కారణంగా చూపిస్తూ జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34% నుంచి ఏకంగా 24% కి తగ్గించింది. అంటే పదిశాతం వాటాకు కోత పెట్టారన్నారు. ఈ ఒక్క నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఏకంగా 16 వేల స్థానిక సంస్థల పదవులను కోల్పోయి తీవ్ర రాజకీయ అన్యాయానికి గురయ్యారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50శాతం పరిమితిని దాటి రిజర్వేషన్లు ఇవ్వాలంటే ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల్ని పాటించాలి అంటే ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేసి స్పష్టమైన డేటా సేకరించాల్సి ఉండగా అందుకు సంబంధించిన న్యాయపరమైన, పాలనా పరమైన అంశాల్ని ముందుకు తీసుకుని వెళ్లడంలో చొరవ చూపని నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బీసీల వాటాను మాత్రం తగ్గించి అప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ఊరుకుందన్నారు.నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ ల అమలుకు కృషి చేయడం పట్ల బిసి వర్గాలు రుణ పడి ఉంటాయన్నారు.

# రెంటాలలో నవులూరి చెన్నారెడ్డి పెద్దకర్మకు వైఎస్సార్‌సీపీ నేతల హాజరు

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 20

రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్‌నవులూరి చెన్నారెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెన్నారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.



ఈ సందర్భంగా లివైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, యువనేత పిన్నెల్లి వెంకటరామిరెడ్డి తదితరులు చెన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని వారు ప్రార్థించారు.

అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్ ఇ సి సభ్యులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు కారుమూరు వెంకటరెడ్డి, శ్యామల, నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, యెనుముల మురళీధర్ రెడ్డి, పడాల శివారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు కూడా పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చెన్నారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని నాయకులు ఆకాంక్షించారు.

# కొత్త బంగారంపేటలో ఎం.వి.వి. ప్రసాద్ ఇంటింటా కార్యక్రమంనిర్వహించడం జరిగింది

## ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఇంటింటా పర్యటన

జిల్లా ఇంచార్జి జన సముద్రం ,న్యూస్ తేది ఆగస్టు 20

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో కూటమి ప్రభుత్వం ద్వారా బంగారంపేట పంచాయతీ పరిధిలోని కొత్త బంగారంపేట గ్రామంలో గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో ఎం.వి.వి. ప్రసాద్ చర్చించారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా ఆరా తీశారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్నకార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కాకూరి చంద్రరావు, మాజీ ఎంపీపీ లోతా దేవుడమ్మ, పార్టీ కార్యకర్తలు పాంగిరాజు బాబు, జగిలే బాలరాజు, కయ్యం రాజబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎం.వి.వి. ప్రసాద్‌కు సాదరంగా స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు.

# కన్నాపురంలో పి 4 కార్యక్రమంలో కుట్టు మిషన్ పంపిణీ చేసిన..

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

- కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి. విద్యాసాగర్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 20,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కొయ్యాలగూడెం మండలం , కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్ సమక్షంలో పి 4 కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొడవర్తి వెంకటరత్న కుమారి , ఎంపీటీసీ బాజీ మరియు ఎంపీటీసీ కాగితాల గణపతి సొసైటీ ప్రెసిడెంట్ మేణీ.వీర్రాజు , టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొమ్మ వెంకటరామ గంటలయ్య , నగేష్ , చిన్నబాబు, వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు మరియు యంగ్ ప్రొఫెషనల్ జగదీశ్వర్ రావు మరియు పి4 ప్రతినిధులు సాయి రాజేంద్ర విజయలక్ష్మిమరియు మహిళా మణులు పాల్గొన్నారు.





# అండర్16 జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించి... శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 20,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, గూటాల గ్రామానికి చెందిన క్రీడాకారులు బర్ల హాని,జీళ్ల మేఘన లు అండర్16 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పాపోలు గణపతి రత్తయ్య మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యువ క్రీడాకారులను గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు, అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి క్రీడాకారులను ఆమె నివాసంలో శాలువా కప్పి అభినందించారు. జగదీశ్వరి మాట్లాడుతూ...క్రీడలపై ఆసక్తి, క్రమశిక్షణతో సాధన చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ స్థాయిలో రాణించవచ్చని ఈ ఎంపిక నిరూపించిందని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. అండర్16 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గూటాల గ్రామానికి గర్వకారణమని తెలిపారు.క్రీడాకారుడికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆకాంక్షించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అప్పన్నదొర పాఠశాల పి ఈ టి మాస్టర్ మధుకిశోర్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ వెంకట బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పరులో చెలరేగిపోతున్న మట్టి మాఫియా

- ధ్వంసం అవుతున్న ఆర్ అండ్ బీ రహదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

నరసాపురం ఆగస్టు 20

జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం మండలం కొప్పరు గ్రామ పరిధిలో కొప్పర్రు నుంచి సేరెపాలెం వెళ్లే రహదారిని అనుకుని మట్టి తవ్వకాలు, తరలింపులు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ వాహనాల రాకపోకలతో గ్రామంలోని ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






మట్టితవ్వకాలు,తరలింపులకారణంగా రహదారులపై పగుళ్లు ఏర్పడి, గుంతలు ఏర్పడి అంచులు దెబ్బతింటున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రహదారుల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని పేర్కొంటున్నారు.

మట్టి తరలింపులపై సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మట్టి మాఫియా మరింత రెచ్చిపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారులు ఇలా ధ్వంసమవు తుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపులపై చర్యలు తీసుకోవాలని, దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈ నెల 31 వరకు కాంక్షలు కొనసాగుతాయి

- నరసాపురం డివిజన్ పరిధిలో ప్రజలు సహకరించాలి
- నరసాపురం డిఎస్పి ఎం సుధాకర్

నరసాపురం ఆగస్టు 20 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 31వ తేదీ వరకు సెక్షన్ 30 అమల్లో ఉంటుందని నరసాపురం డీఎస్పీ ఎం. సుధాకర్ రావు తెలిపారు. పోలీసుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా జనాన్ని పోగుచేయడం, లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయడం, డీజేలు వాడటంపై నిషేధం ఉంటుందని డీఎస్పీ వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని డీఎస్పీ సుధాకర్ రావు కోరారు.

# చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ. 1.65 కోట్లు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు20 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 17 రోజులకు రూ.1,65,14,515/- బంగారం 0.116 గ్రాములు, వెండి 2.185 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు.



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది.

చెల్లని పాత రూ. 2,000(1 నోటు)పాత రూ.500 (2నోట్లు) చెల్లని రూ. 3,000/- నోట్లతో పాటు 15 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ కే శ్రీనివాసు , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, ఎం శ్రీనివాస్ రావు, సిహెచ్ శివకృష్ణ , కాకి సురేష్, ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో 15 గొర్రెలు మృతి





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 20

లక్కిరెడ్డిపల్లి మండలం లోని కుర్నూతల గ్రామం దేవలంపల్లెకు చెందిన కొత్తపల్లి వీరాంజనేయులు గొర్రెల కాపరి రైతు కు సంబంధించిన 15 గొర్రెలు, బుధవారం రాత్రి గొర్రెల మంద కు వెలుతురుకు విద్యుత్ దిపాలకు ఉపయోగించిన కరెంటు వైర్లు ఎర్త్ అయి ప్రమాదం జరిగి 15 గొర్రెలు మృతి చెందాయి అని స్థానికులు చెపుచున్నారు .మృతి చెందిన గొర్రెలు విలువ దాదాపు 3 లక్షలు ఉంటుశీదని నష్టం జరిగిన రైతు కొత్తపల్లి వీరాంజి నేయులు పేర్కొన్నారు చనిపోయిన 15 కొరియాలను ట్రాక్టర్లో తీసుకెల్లి ఊరి బయట కొంత తీసి భూమిలో పాతి పెట్టామని తెలియజేశాడు దయవుంచి ప్రభుత్వం తనను ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని అతను వాపోయాడు

# వీధి లైట్లు వేయించిన టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,

మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగస్టు 20;

వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామంలో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కుర్రి శివారెడ్డి ఆశీస్సులతో వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ తండా లోని ప్రతి కరెంట్ స్తంభానికి వీధిలైట్లు వేయించడం జరిగింది. మల్లయ్య నాయక్ చేసిన మంచి పనికి తండా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ.. ఇంతకు ముందు చీకటి పడితే బయటకు వెళ్ళాలంటే భయం భయంగా వెళ్ళే వాళ్ళమని, ఈరోజు తో ఇక మాకు ఆ బాధలు తొలగిపోతాయని అన్నారు. అలాగే మా నాయకుడు దేశావత్ మల్లయ్య నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.




# అపారమైన శక్తి భక్తిని ప్రదర్శించిన వాడే గరుకుమంతుడు.

- నాగ దోష నివారణ దివ్య క్షేత్రం. సర్వరూప సుబ్రహ్మణ్యం.
- గరుడ పంచమి పండుగ విశిష్టత...

కుందుర్పి ఆగస్టు 20 జన సముద్రం న్యూస్ ;

శ్రీ మహా విష్ణు వాహనమే గరుకుమంతుడు గరుకుమంతుడు. శ్రీ మహావిష్ణువు అంకితమైన పవిత్రమైన దినమే గరుడ పంచమి. శ్రావణమాసం శుక్లపక్షం దినం భక్తిశ్రద్ధలతో జరుపుకొని పవిత్రమైన పండుగ. పురాణాల ప్రకారం గరుకుమంతుడు వినితాదేవి కుమారుడు. తన తల్లి బానిసత్వం నుంచి విముక్తి చేయడానికి అమృతాన్ని తెచ్చి గరుకుమంతుడు అపారమైన శక్తి భక్తిని ప్రదర్శించాడు. అందుకే ధైర్యానికి శక్తికి ప్రత్యేకంగా భావిస్తారు గరుకుమంతుడిని.

ఈ దినం మహిళలు పిల్లలు ఆరోగ్యం ఆయుష్ కుటుంబ సౌభాగ్యం కోసం వ్రతాలను ఆచరిస్తారు.



గరుడ పంచమి దినం ఎవరైతే స్వామివారిని పూజ చేస్తారు అలాంటి వారికి సర్ప దోషాలు నివారించి, శుభ ఫలితాలు కలుగుతాయనినమ్మకం కలదు. ఈ పవిత్రమైన దినం విష్ణువు గరుకుమంతుడిని భక్తితో ప్రార్థించితే వారి అనుగ్రహ విముక్తి పొందుతారు. నాగ దోష నివారణ దివ్యచరిత్రమే సర్వరూప సుబ్రహ్మణ్యం ఆలయం వెలిసింది కుందుర్పి గ్రామంలోను. భక్తాదులు ఏడు సిరిసిల్ల నాగరూప దేవుడు సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు చేపట్టి మెక్కులు చెల్లించుకున్నారు.

# మంత్రి కొండపల్లి ని కలిసిన కొమరా



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 20:

రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ను గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పేషీలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, రాష్ట్ర ఆర్ఎంపి వైద్యుల రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గారి శివకుమార్ డాక్టర్ శ్రీధర్ కుమార్ మంత్రికి శాలువా కప్పి ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి చిత్రపటాన్ని అందించడం జరిగింది. ఇతిహాస పరంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయాన్ని సందర్శించాలని కొమరావెంకట నరసయ్య డాక్టర్ శివకుమార్ మంత్రికి ఆహ్వానం పలకడం జరిగింది. తాను తిరుపతికి వెళ్లేటప్పుడు తప్పకుండా ఒంటిమిట్ట కోదండ రాముని సందర్శిస్తానని మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ వారికి తెలపడం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల మీ ప్రాంతంలో ప్రజల ప్రతిస్పందన ఎలా ఉందంటూ మంత్రి కొండపల్లి ప్రశ్నించగా, ప్రత్యేకించి కడప జిల్లాలో వైయస్సార్ పార్టీ తమ ప్రభుత్వ హయాంలో చెప్పుకునేంత గొప్పగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో జిల్లా పరిధిలో వైయస్సార్ పార్టీకి గట్టిగా గుణపాఠం చెపుతారని మంత్రికి వారు తెలుపడం జరిగింది. తిరుమల కు వెళ్లే సమయాన్ని తప్పకుండా తెలియజేస్తానని మంత్రి చెప్పడం తో నాయకులు తమ హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆ గ్రామం.

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు20

చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని బట్టువారిగూడెం (ఎస్ సి) గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ప్రభుత్వాలు మారుతున్నాయి గాని గ్రామస్థితిగతులు మారటంలేదని, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం మా గ్రామాన్ని చిన్నచూపు చూస్తుందని, రోడ్లు, డ్రైనేజీలు లేవని ప్రజలు వాపోతున్నారు. కాలనీలో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు వేశారని, అంబులెన్స్ రావాలన్న, ఆటో రావాలన్న తీవ్ర ఇబ్బందిగా ఉందని, సంవత్సరాలు తరబడి విద్యుత్ స్తంభాలు తొలగించి రోడ్డు మార్జిన్ లో వేయాలని ఎంత మొరపెట్టుకున్నా మా మొర ఆలకించటం లేదని, గ్రామంలో సగం మందికి సొంత గృహాలు లేవని, ప్రభుత్వం మాపై ఇంత వివక్ష చూపటం తగదని గ్రామ ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలోకి దిగి మా గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram